
వేదములు

# వేదోక్త ధర్మ తత్వము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.


Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123



" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# వేదోక్తధర్మతత్త్వము

అ. మహాదేవశాస్త్రి

రచితము

PUBLISHED BY

THE *VASANTA INSTITUTE*, ADYAR, MADRAS

1922

# విషయసూచిక


పుట

1. వేదోక్తమూలధర్మము.

[చిత్తూరులో 1912 సం॥ ఆగష్టున కూడిన దివ్యజ్ఞానశాఖాసమాజముల సంఘు (Central Districts T. S. Federation Conference) మున (The Basic Principles of Vedic Religion) అను విషయమై చేసిన ఇంగ్లీషు ఉపన్యాసముయొక్క అనువాదము.] 1—58

2. వేదోక్తసేవామార్గము.

[1912 సం॥ అడయారున దివ్యజ్ఞానసమాజసంమేళన (T. S. Annual Convention) కాలమున (The Path of Service in the Vedas) అను విషయమై చేసిన ఇంగ్లీషు ఉపన్యాసముయొక్క అనువాదము.] 59—88

# వేదోక్తమూలధర్మము

## I. ధర్మము, ధర్మప్రమాణము, శ్రుతిస్మృతి వివేకము

### వేదార్థవిచారము

1. ప్రపంచమునందలి అన్ని గొప్పమతముల మూలము ఒకటే యైనందున అవియన్నియు ఒకటేయని బ్రహ్మవిద్య (Theosophy) ఉపదేశించుచున్నది. కాబట్టి బ్రహ్మవిద్యాపరులు ఒక్కొక్క మతవిశేషమందలి మూలతత్వములను వెదకుచున్నారు. ఇట్టి జిజ్ఞాసవల్లనె హిందూమతస్థులగు బ్రహ్మవిద్యాసమాజమువారు (Theosophists) కొందరు హిందూమత మూలతత్వములను తెలియుటకై హిందూమత మూలప్రమాణములగు వేదశాస్త్రములను విచారము చేయుచున్నారు. వేదార్థవిచారముచే హిందూమతమందలి అనేక తత్వాంశములు గోచరమగుచున్నవి. విచారపరులగు హిందూమహాశయులకు ఇంతవఱకు అతిగహనముగ నుండిన—వర్ణవిభాగ, వివాహపద్ధతి, ఇవే మొదలగు—కొన్ని సమయాచారధర్మముల విషయమందు ఈ వేదార్థ విచారమువల్ల అనేక అంశములు స్పష్టమగుచున్నవి. ఇదొక్కటి ఈ వేదార్థవిచారమువల్ల గలుగు మహాప్రయోజనములలో గణ్యమైన అంశము.

## వేదోక్తధర్మము హిందూమతమునకు మూలము

2. వాస్తవమున వైదికధర్మమే హిందూమతమునకు అధారము. ప్రతియొక హిందువు తనమతమే నిజమైన వైదికధర్మమని వాదించును. మూలధర్మతత్త్వములేమో వేదమునందే ప్రతిపాదితములు. వీని నాధారముగ జేసికొని ఆయామతములవారు ఈశ్వరపూజావిధానములను విస్తరించి ఒక్కొక పద్ధతి జేసికొనియున్నారు. ఈ ధర్మమార్గములే కర్మమార్గ—జ్ఞానమార్గ—భక్తిమార్గములను ఈశ్వరారాధనము యొక్క నానాప్రకారములు. ఆ వేదోక్త మూలతత్త్వములను ఆధారముగ జేసికొనియే ఆయామతములవారు వారివారి బుద్ధికౌశలముచే వారివారికి యుక్తియుక్తమని తోచురీతిన ఒక్కొక దర్శనమును నిర్ణయించికొని యున్నారు. ఈ సిద్ధాంతములే ఇపుడు సాంఖ్య—యోగ—న్యాయ—వైశేషిక—పూర్వోత్తర మీమాంసలను దర్శనములుగ మనకు వచ్చియున్నవి. ద్వైత—అద్వైత—విశిష్టాద్వైతములు మొదలగు వేదాంత సిద్ధాంతములును ఈ దర్శన ప్రభేదములకు జేరినవియే.

## వైదికధర్మము

3. వైదికధర్మమునకును హిందూమతమునకును ఉండు పరస్పర సంబంధమును సరిగ తెలియవలెనంటె "వైదికధర్మము" అనుదాని నిష్కృష్టార్థమును పూర్ణముగ అవగాహన చేసికొనుట అవశ్యకము. వైదికధర్మమనగ వేదోక్తధర్మము, వేదము బోధించు ధర్మము. ధర్మమనగ ఇపుడు మనుజులకుగల బుద్ధిమాత్రముచే తెలియనశక్యమై, శబ్దప్రమాణవల్లనే అనగ ఇతరులు చెప్పుటవలననే,

తెలియదగిన ఇష్టసాధనసామగ్రియని మహానీయులు వివరించి యున్నారు—"చోదనాలక్షణోऽర్థో ధర్మః," శబ్దప్రమాణము చేతనే తెలియదగిన ఇష్టసాధనము ధర్మము. ధర్మమును సాక్షాత్తుగ తెలుపదగిన శబ్దప్రమాణము వేదము. కాబట్టి కేవల మనుష్య బుద్ధికి అగోచరమై వేదరూపమగు శబ్దప్రమాణ ద్వారముగ మనుష్యుడు తనపురోవృద్ధికై అవశ్యముగ తెలియవలసిన—తత్వములు, సుఖ సాధనములు, ఈ—పదార్థ సముదాయమంతయు వైదికధర్మమన బడును.

## వేదమన నేమి ?

4. వేదము, ధర్మము—ఈ పదముల అర్థమును ఇకగొంచెము వివరించ వలసియున్నది. వేదశబ్దము "విద" ధాతువునుండి నిష్పన్నమయిన రూపము. ఆ ధాతువునకు అర్థము, "తెలియుట". దానికి "పొందుట" అని యింకొక అర్థము కలదు. కాబట్టి ఎద్ది తెలియుటమాత్రాననే మనకు లబ్ధమగునో అట్టి వస్తువుయొక్క జ్ఞానమే వేద మనదగును. ఆత్మయే అట్టి వస్తువు. ఆత్మలాభము కావలెనంటె ఆత్మజ్ఞానమొకటే చాలును. ఆత్మ ఎపుడును మనుష్యునిలోపలను బాహ్యప్రపంచముననుసంనిహితుడుగనే యున్నాడు. కాబట్టి ఆత్మను తెలిసికొనిన యెడల సర్వమును తెలిసికొనినట్లగును. ఆత్మ లభించిన యెడల సర్వము లబ్ధమగును. అట్లే శాస్త్రములు చెప్పుచున్నవి—

"ఆత్మలాభాన్న పరం విద్యతే" (అపస్తంబ ధర్మసూత్రము, ౧-౨౨-౨)—ఆత్మలాభమును మీరినది ఏదియు లేదు.

"అయమాత్మా బ్రహ్మ" (మాండూక్య ఉపనిషత్తు)—ఈ మన ఆత్మయే (సర్వకారణ భూతమగు) బ్రహ్మ.

"బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి" (ముండక ఉపనిషత్తు)—బ్రహ్మను తెలిసినవాడు బ్రహ్మయే అగుచున్నాడు.

"బ్రహ్మవిదాప్నోతి పరం" (తైత్తిరీయ ఉపనిషత్తు)—(సచ్చిదానంద రూపమగు) బ్రహ్మను తెలిసినవాడు సర్వసుఖమును పొందును.

కాబట్టి వేదమనగ బ్రహ్మవిద్య, ప్రత్యక్షమగు బ్రహ్మజ్ఞానము, జీవేశ్వరుల ఐక్యమును సాక్షాత్కరించుట, జగదీశ్వరుని స్వరూప—ఉద్దేశ—కృత్యముల గురించిన యథార్థజ్ఞానము. ప్రపంచసృష్టి—స్థితి—లయముల, అనగా సంసారగతి యొక్క, యథార్థజ్ఞానము వేదమని నట్లాయెను.

## ధర్మమన నేమి ?

5. ఇట్టి జ్ఞానమును ఆధారముగ చేసికొనిన ఆచరణము వైదిక ధర్మము. ధర్మమనుశబ్దమునల్లనే ఈ అర్థమంతయు గోచరమగును. ఆ శబ్దముయొక్క మూలార్థమేమన — ధరించుట. కాబట్టి ధర్మమనగా ఈశ్వరుడు ప్రపంచమును ధరించు రీతి, ఈశ్వరుని రచన ననుసరించిన ప్రపంచ పురోభివృద్ధి విధానము. ఈ విషయమును శాస్త్రము స్పష్టముగ తెలుపుచున్నది. అమృతానందమునకు కారణభూతమగు శాశ్వతధర్మము భగవంతునియందే నెలకొనియున్నదనియు, భగవంతుడు ప్రపంచమును సదా పురోభివృద్ధిమార్గముననే నడపించుచున్నాడనియు, ఈ జడప్రపంచ

మును తన చిచ్ఛక్తిచే భగవంతుడే నియమించుచున్నాడనియు శ్రీభగవద్గీత బోధించుచున్నది—

బ్రహ్మణో హి ప్రతిష్ఠాహం అమృతస్యావ్యయస్య చ ।
శాశ్వతస్య చ ధర్మస్య సుఖస్యైకాంతికస్య చ ॥ (14-27)

అపరేయమితస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరాం ।
జీవభూతాం మహాబాహో యయేదం ధార్యతే జగత్ ॥(7-5)

"నా (భగవంతుని) యందే సర్వకారణభూతమగు నాశక్షయములు లేని బ్రహ్మ నెలకొని యున్నది. నాయందే శాశ్వత ధర్మమును అధర్మముతో సదా కూడియుండు సుఖమును నెలకొనియున్నవి."

"ఈ (జడ) ప్రకృతి నికృష్టము. దీనికంటె భిన్నమగు ప్రకృతి యొకటియున్నది. అది జడప్రకృతికి జీవభూతము. అదే యీజగత్తునకు ధారకమని తెలియుము."

ఇందువలన, ధర్మమనగా—ప్రపంచగతిరూపముగ పరిణమించి మనకు గోచరమగు ఈశ్వరుని సంకల్పమని చెప్పవచ్చును. ఈశ్వరుడు సంకల్పించి రచించియుండు ప్రపంచమున మానవకోటి పురోభివృద్ధికి తగునటుల నడచుకొనవలెనను మనుష్యుని గుఱించి విధించియుండు వేదవిధియే ధర్మమనునది. వేదవిధిననుసరించి నడుచుకొను మానవుడే పరమపురుషార్థమును పొందదగువాడు. అట్టివాడే తనయందుండు పరమాత్మను సాక్షాత్కారము చేయగలవాడు. కాబట్టియే—అయం తు పరమోధర్మో యద్యోగే నాత్మదర్శనం—"యోగముచే ఆత్మసాక్షాత్కారము చేయుటయే పరమధర్మము" అని యాజ్ఞవల్క్యులు చెప్పియున్నారు. ఇపుడు

ధర్మలక్షణమును ఇట్లు వివరింపనగును—ఋషులద్వారా వేదమును స్వీకరించిన భారతీయులగు ఆర్యులకు వేదమూలకముగ ఉపదేశింపబడిన, అభ్యుదయనిశ్రేయసరూపమగు పురోభివృద్ధికి గావలసిన, సాధనసామగ్రియే ధర్మము. పూర్వానుభవసిద్ధములుగాక పురోభివృద్ధిమార్గమున ముందిడదగిన అడుగులను గురించినవి గావున వేదవిహితములగు అంశములు తత్కాలపు మనుష్యుల ఇంద్రియమనోబుద్ధులకు గోచరమగునవి కావు; అనగా వేదోపదేశమువల్లనే వారు తెలియదగినవి కాని స్వబుద్ధి బలముచే ఊహింపదగినవి కావు. ఈ ఇంద్రియమనోబుద్ధులకు ప్రకృతవిషయములే గోచరము గాదగినవి. ఇంద్రియముల ద్వారముగ లభించిన ప్రకృతవిషయానుభవమును ఆధారముగ జేసికొని ఊహించుటయే మనోబుద్ధులకు సాధ్యము. వేదవిధానములే పరోభావి (ముందురాబోవు) విషయములను గురించినవి. ఎంతో ముందుకాలమున లభించదగు ఫలములకు సాధనభూతములై యిపుడు మనమాచరించదగు కర్మలను చెప్పునవి. అవి కేవల మానవుల బుద్ధీంద్రియములకు గోచరము గాదగినవి కావు.

## శ్రౌతస్మార్త ధర్మములు

6. లౌకికవ్యవహారమున ధర్మశబ్దముయొక్క అర్థము ఇకను వ్యాపకముగ నున్నది. హిందూజనసంఘమునకు ఆచారప్రమాణములుగనుండు విధానములనన్నిటిని ధర్మమని జనులు చెప్పుదురు. ముఖ్యముగ ధర్మములని చెప్పదగు శ్రుతివిధానముల మాత్రమే కాదు, ఇవిగాక, సంఘమున మొనగాండ్రుడై శిష్టులనబడువారు స్వబుద్ధిచే

స్వానుభవమునుబట్టి ఊహించి విధానము చేసియుండు అంశములనున్నూ, అట్టివారె ఋషిమూలకమగు శ్రుతివిధానము నాశ్రయించి తామే ఊహించి చేసికొను ఇతరవిధానములను కూడ ధర్మమని చెప్పుట లోక వ్యవహారమున రూఢముగ నున్నది. ఇట్లు శిష్టులు స్వబుద్ధిచే చేసికొను విధానములను స్మృతియని చెప్పదగును. శ్రుతిస్మృతిసిద్ధములగు నీ రెండువిధములగు ధర్మములను ప్రత్యేకముగ విభజించి వాని పరస్పరభేదమును తెలిసికొనుట యత్యావశ్యకము. ఇప్పటి హిందూధర్మశాస్త్రములందు నీ రెండు విధములగు ధర్మములు చేరియున్నవి. శ్రుతిసిద్ధమైనది శాశ్వతధర్మము. స్మృతిసిద్ధమగునది తాత్కాలిక ధర్మము, కాలాంతరమున మారునది. శ్రుతిస్మృతి విధానములలో నుండు వాస్తవ భేదమిట్టిది. ఇట్లు మూలాధారమును బట్టి శ్రుతిస్మృతి విధానముల పరస్పర భేదము నరయుటయే సరియైన మార్గము. ఇపుడు మనము శ్రుతిస్మృతులను గ్రంథముల ననుసరించి శ్రుతిస్మృతి విధానములను విభజించుట సరికాదు. అతీంద్రియవిషయజ్ఞానము నాశ్రయించి నిలిచియుండు విధానము శ్రుతిసిద్ధమైనది, దేవతలు ఋషులు అను ఉత్తమ ప్రమాణమూలకముగ లభించినది. దానిని స్వబుద్ధి-అనుభవముల ఆధారముబట్టి మానవుడు మార్పదగదు. మానవుడు కేవల స్వబుద్ధిబలముచే చేసికొను స్మృతివిధానము నైతేనో పరిపక్వమగు స్వబుద్ధిబలము చేతనే మార్పవచ్చును. ఇదిగాక, శ్రుతివిధానము ననుసరించి నడుచువాడు శ్రుతిలో కంఠోక్తముగ విధింపబడని అంశములను గుర్తించి స్వబుద్ధిచే శ్రుతివిధానాంగముగ కొన్ని విధానములను చేసికొని యుండవచ్చును. అతడు ప్రత్యక్షశ్రుతి

విధానస్వరూపమును పూర్వముకంటె బాగుగ తెలిసికొనిన పైన తాను శ్రుతివిధానాంగముగ పూర్వము చేసికొనిన విధానములను ఇప్పటిజ్ఞానమునకు దగునట్లు మార్చికొనవచ్చును. ఇట్టి విధానము లన్నియు మనుష్యుని జ్ఞానశీలముల పరిపాకము ననుసరించి అపుడపుడు మాఱిపోదగినవే. అవన్నియును మూలశ్రుతి విహితమగు ధర్మమునకు అనుసారముగ అపుడపుడు వారువారు చేసికొను తాత్కాలికవిధానములయినందున, దినదినము వికాసము పొందు చుండు దేహేంద్రియములకును ఆత్మగుణములకును, అపుడపుడు మాఱుచుండు సంనివేశములకును, తగునట్లు మార్పదగినవే.

## శ్రౌతతత్త్వములు, స్మార్తదర్శనములు

7. యథార్థముగ వేదమనదగు శ్రుతి సాక్షాత్తుగ ఉపదేశించు అతీంద్రియతత్త్వములకును, మనుష్యులు తమ స్వంత అనుభవమునూ శ్రుతిబోధితతత్త్వములనూ ఆధారముజేసికొని స్వబుద్ధిబలముచే ఊహించి సిద్ధాంతముచేయు దర్శనములకును, ఇదే వ్యత్యాస మున్నది. సాంఖ్య–యోగ–న్యాయ–మీమాంసాదర్శనములు మొదలగు పౌరుషేయ సిద్ధాంతములన్నియు ఇట్టివే. వేదమున సాక్షాత్తుగ ఉపదిష్టమైన విషయములు తాత్త్వికములు, సర్వకాలము లందును ఒకేవిధముగ నుండునవి, అందరును ఒప్పదగినవి. అయినను అట్టి శ్రుతిబోధితతత్త్వములను వారువారు తమతమ బుద్ధికి సరియని తోచురీతిన యుక్తులచే యోచించి వేఱువేఱు సిద్ధాంతములను స్థాపించుదురు. ఇట్టి సిద్ధాంతములు కాలకాలమునకు ఆయా మనుష్యుల బుద్ధీంద్రియవికాసము ననుసరించి మాఱిపోవును.

ఇవ్విధముగ ఒకేకాలమున నానాదేశములందుండు జనులలోపలనూ, ఒకేదేశముననే భిన్నభిన్నదృష్టిచే చూచు నానాజనులలోపలనూ, వేర్వేఱు సిద్ధాంతములు పుట్టును.

### శ్రౌతస్మార్త వివేకఫలము

8. ఇట్టి వ్యత్యాసమును మనము మన దినచర్యయందు సదా మనస్సున నుంచికొని నడవదగును. దినదినము అభివృద్ధియగుచుండు అనుభవమువల్ల ఇప్పటి మన సమయాచారములలో నేమైన లోపములు కనుపట్టినయెడల, తోడనే శాశ్వత ధర్మానుసారముగ తగువిధమున ఆయాచారములను మార్చికొనవలయును. సమయాచారముల విషయమున హిందూజనులు ఇట్లు చేయకపోవుటచే వారిపద్ధతులలో పురోభివృద్ధికి అవకాశము లేకయున్నది. వారిలో స్వార్థపరతయు స్వజాత్యభిమాన-అహంకారములూ పరస్పర అసూయలూ బహుకాలముగ అనువర్తిసి వచ్చి వారి పురోభివృద్ధికి ప్రతిబంధకముగ నిలిచియున్నవి. ఈ విషయము ముందు స్పష్టమగును.

---

## II. ప్రథమధర్మము, మూలతత్వము

### యజ్ఞము ప్రథమ ధర్మము

9. పైప్రకరణమున వైదికధర్మమునకును ఇప్పటి హిందూమతమునకును గల పరస్పరసంబంధము సంగ్రహముగ చూపబడెను. ఇకను వైదిక ధర్మాంతర్భూతములగు మూలధర్మములను

గురించి చెప్పెదను. వేదోక్తధర్మములందు అతిముఖ్యమై అగ్రగణ్యమగునది యజ్ఞము. ఆదియందు దేవతలును ఋషులును యజ్ఞముచేసి ప్రపంచమును అందలి చేతనాచేతన పదార్థములను సృష్టిచేసిరని పురుషసూక్తమను వేదభాగమున చెప్పియుండునది అందఱకును తెలిసియేయున్నది. ఈ యజ్ఞమే మూలధర్మమయినది. అదే మనము చేయదగు యజ్ఞమునకు మేలుబంతియని వేదము చెప్పుచున్నది—

యజ్ఞేన యజ్ఞమయజంత దేవాః ।
తాని ధర్మాణి ప్రథమాన్యాసన్ ॥

"దేవతలు ఇట్టియజ్ఞము చేసిరి. అదే ధర్మములపైకి మొదటిది."

ప్రజాపతియొక్క ప్రాణ-ఇంద్రియ రూపులగు ఋషులును దేవతలును తాము ఆశ్రయించియుండు ప్రజాపతి శరీరమునుండి చేతనాచేతన పదార్థములను పుట్టించినదే వారు చేసిన యజ్ఞము. ఈ యజ్ఞము ఆదిపురుషుని ఆత్మయజ్ఞము, ప్రపంచహితార్థమగు ఆత్మసమర్పణము. ఆదిపురుషుడగు ప్రజాపతి—"ఉతామృతత్వస్యేశానః యదన్నేనాతిరోహతి"—సదా పూర్ణానందానుభవమున స్వతంత్రముగ నుండదగినవాడైనను అవిద్యాబంధమున చిక్కుకొని సంసారసాగరమున మునిగియుండు జీవరాశిని ఉద్ధరించుటకై తన ఆనందపూర్ణమగు పదవిని వదలి తన శరీరేంద్రియముల అంశములచే ఆజీవరాశియొక్క పురోభివృద్ధికి కావలసిన శరీరేంద్రియములను కలిగించెను. ఇట్టి ఆత్మయజ్ఞమే—అనగ, ఒకకల్పకాలమంత అతియత్నముతో సాధించిన ఆత్మాత్మీయలాభమును ఇతరుల ప్రయోజనార్థమై సమర్పించుటయే—యజ్ఞపదముయొక్క అర్థము. ఇదే ప్రథమ

ధర్మము. ఇది జగదీశ్వరుడగు ఆమహాపురుషునియందు పూర్ణముగ నెలకొని యున్నది. ఆమహాపురుషుని ఆత్మయజ్ఞముచేతనే యీ ప్రపంచమంతయు నిలిచి పురోభివృద్ధిమార్గమున నున్నది. ఆమహాపురుషుడు సదా ఇట్టి ఆత్మయజ్ఞమున నిరతుడై యుండుటవలననే ఈ జగచ్చక్రము యథాక్రమముగ నడుచుచున్నది. ఇట్టి ఆత్మసమర్పణ యనునది భగవంతునియందు స్వభావసిద్ధము కావుననే—"యజ్ఞో వైవిష్ణుః"—విష్ణువు యజ్ఞస్వరూపుడని శ్రుతి చెప్పుచున్నది. విష్ణువు ప్రపంచ యోగక్షేమములకై ఆత్మసమర్పణచేసి ప్రపంచమున ప్రవేశించి ప్రపంచమునందలి సుఖదుఃఖములలో తానును భాగియై యున్నాడని అర్థము.

[stamp]

## వేదము విధించు యజ్ఞము

10. భగవంతుని స్వార్థత్యాగపురస్సరమగు పరహితాచరణమను నీగుణమును జ్ఞాపకమున నుంచికొనిన యెడల వేదవిహితమగు ప్రథమ ధర్మ స్వరూపమును సమగ్రముగ తెలియుట మనకు సాధ్యమగును. ఈ ధర్మమును ప్రతియొకమతము ముఖ్యముగ బోధించును. శాశ్వతానందమును పొందవలెనని యపేక్షించువారందఱు ఆధర్మము నవశ్యముగ నాచరించవలెను. ఆప్రథమ ధర్మమును వేదము ఇట్లు విధించియున్నది—

విశ్వో దేవస్య నేతుః మర్తో వురీత సఖ్యమ్।
విశ్వోరాయ ఇషుధ్యతి ద్యుమ్నంవృణీత పుష్యసే॥

(వాజసనేయి సంహితా, 4 – 8)

“మర్త్యుడగు ప్రతియొకడు జగన్నాయకుడగు దేవుని సఖ్యమును వరింపదగును. ప్రతియొకడు ఐశ్వర్యము నపేక్షించుచున్నాడు గదా. అట్టివాడు ఆదేవుని ప్రకాశమును వృద్ధిచేయ వరించుగాత.”

దీనితాత్పర్యమును కొంచెము విపరముగ చెప్పెదను. చావులేని పదవిని పొందవలెనను మర్త్యుడు ఇట్లు వర్తించదగునని వేదము విధించుచున్నది. ఇదే పరమ ధర్మము. సర్వధర్మములు ఇందు నంతర్భూతములు. ఇహలోకమునందలి జీవితమంతయు నశ్వరమని తెలిసి మరణరహితమగు పదవిని పొంద నిచ్ఛయించువారందఱు ఈ వేదోక్త ధర్మమును ఆచరించవలయును. అనగా జగన్నాయకుడగు భగవంతునకు అనుకూలముగ యావజ్జీవము వర్తించదగును. అట్టి వృత్తియే బంధమోచకము. ఇంతవఱకు అతడు తాను వేఱు ఇతరులు వేఱు అను భావమునే ప్రధానముగ నుంచుకొని సమస్తకార్యములందు తన స్వంత యోగక్షేమమాత్రమునే గమనించుచుండెను. ఇప్పుడైతేనో స్వంతమునకుగాను సంపాదించినవన్నియు నశ్వరములనునది బాగుగ వాని యనుభవమునకు వచ్చినది. కాబట్టి నాశరహితమగుస్థితి యెట్టిదనుదానిని అన్వేషించుచుండును. ఈ అన్వేషణమే ముముక్షయనునది; జననమరణ బంధమునుండి విడుదలను పొందవలెనను ఇచ్ఛ; భగవంతుని స్థితికి సమానమగు స్థితిని పొందవలెనను అభినివేశము. భగవంతుడొకడే అనాద్యంతమగు శాశ్వత పరమైశ్వర్యమును జన్మమరణములులేక అనుభవించువాడు. అట్టి భగవంతునియందు ఏకీభావమును పొందుటయే ముముక్షువగు మర్త్యుని లక్ష్యము. అనిత్యమగు సంసారగతిని వదలి పైకిపోవ నపేక్షించునతడు శాశ్వత ఐశ్వర్యమునే అపేక్షించినవాడగు

చున్నాడు. అట్టి ఐశ్వర్యము దిక్కాలాతీతుడగు భగవంతునకే చేరియున్నది. ముముక్షుని ఆశ నెఱవేఱవలెనని వాడు సర్వవిధముల తన యావచ్ఛక్తిని వినియోగించి ప్రపంచమున భగవంతుని మహిమ అభివృద్ధియగునట్లు పనిచేయదగును. కేవల స్వప్రయోజనార్థమై తన సామర్థ్యమును ఎప్పటికి వినియోగింపగూడదు. ఇంతకు పూర్వము వర్తించునట్లు కేవలము తన స్వంతమహిమను అభివృద్ధిపఱచుటకే ఇకపైన ఏవిధమునను వర్తించదగదు. ఈశ్వరుడు రచించిన ప్రపంచమున తానొక అంశమాత్రమని తెలిసికొనదగును. తన సంకల్పములును వ్యాపారములును ఎంతెంత ఈశ్వరుని సంకల్పవ్యాపారములను అనుకూలముగ అతడురచించిన ప్రపంచముయొక్క పురోవృద్ధికి సాధకములగునో అంతంతయే తాను జీవించియుండుట ప్రయోజనకారియని భావింపదగు. ఇట్లు ఈశ్వరమహిమాభివృద్ధికొఱకే పనిచేయునతనికి ఈశ్వరుని మహిమ యావత్తును గోచరమగును. అతనియందును ఆమహిమ యంకురించి క్రమేణ పెరిగి పరిపూర్ణమగును. ఇదే యజ్ఞమను ప్రథమధర్మమును విధించు వేదశాసనముయొక్క తాత్పర్యము.

## మనుష్యుని నిజస్వరూపము

11. ఈ పరమధర్మ విధానమునుండి మనుష్యుని నిజస్వరూపము, జీవేశ్వరుల పరస్పర సంబంధము, ఇట్టి విషయముల గుఱించిన కొన్ని తత్వాంశములు వెలువడుచున్నవి. వానిని తెలిసికొనుట మనకు అత్యావశ్యకము. ఈ విధానమునుండి మనుష్యుడు స్వతః జన్మమరణములు లేనివాడని తెలియు వచ్చుచున్నది. మొట్టమొదట తనదేహములే

తానను భావనలో నుండును. సంసారచక్రమున కొన్ని జన్మము లెత్తి లోకానుభవము పొందిన వెనుక ప్రతిక్షణము బదలాయించుచుండు దేహము తాను గాదనియును, దేహభిన్నుడగువాడే తాననియును, తాను వస్తుతః నాశక్షయరహితుడనియును, స్వానుభవమువల్ల కొంచె కొంచెము స్ఫురించును. అంత మనుష్యుడును జగదీశ్వరుడగు భగవంతుడును స్వరూపమున ఒకటేయని సాక్షాత్కరించిన మహానీయు లొకరు అతనికి గురువగుట తటస్థించును. అట్టి గురువు అతనికి మూల ధర్మమును తత్త్వమును ఉపదేశించును. అందుచే భగవంతుని సఖ్యము క్రమేణ మనుష్యునికి తటస్థింపగలదని వానికి తెలియవచ్చును. భగవంతుని సఖ్యమనగా భగవంతుని సామ్యము, భగవంతుని స్థితి వంటి స్థితిలోనుండుట. సర్వాంశములందును భగవంతుని కనుకూల ముగనే వర్తించుటవలన భగవంతుని సంకల్పకృత్యములలో నతని సంకల్పకృత్యము లేకీభవించుట మూలకముగ కడపట అతడు భగవ ద్రూపుడుగనే యుండదగువాడని తెలియవచ్చును. అనంతమైన ఐశ్వర్యమును పొందవలెనను అపేక్ష ప్రతిమనుజునందును సహజముగ నే యున్నది కదా. అతడు అట్టి యపేక్షబట్టి యావచ్ఛక్తి కృషిచేసి తనలో లీనమైయుండు శక్తిసామర్థ్యముల నన్నిటిని క్రమేణ ఆవిర్భ వింప చేసికొనును. ఇట్టి అపేక్షయే అనంతైశ్వర్యవంతుడగు భగ వంతుడును మనుష్యునందలి జీవుడును స్వరూపమున ఒకటే యని సూచించుచున్నది. వాస్తవమున మానవునిలోనుండు పరమాత్మాంశ భూతుడగు జీవునియందు క్రమక్రమముగ అంకురించుచుండు దివ్య శక్తులు దేహములద్వారా అతివేగముగ పెరుగుటకు ప్రారంభ మగుటయే మానవుని తీవ్రమగు ఐశ్వర్యాపేక్ష యనునది. ఇట్టి

స్త్రీస్వేచ్ఛవల్ల అతడు తనయందు కేవల మనుష్య మాత్రభావమును వదలి సకలైశ్వర్యమును సాధించుటకు, అనగా ఈశ్వరసామ్యమును పొందుటకు యత్నించును. ఈ యత్నమునకు మొట్టమొదట దేహేంద్రియాదులనుండి అడ్డమువచ్చినను క్రమేణ ధర్మసంస్కారముచేతను అభ్యాసముచేతను అవి శుద్ధమై వశములగును. అంత అమానవునియందలి దివ్యశక్తులన్నియు ఈశ్వరానుకూలముగ సమస్త కార్యములందును పూర్ణముగ ప్రసరించును.

## మూలప్రమాణము

12. మానవుని ప్రత్యగాత్మయు భగవంతునందలి పరమాత్మయు స్వరూపమున ఒకటేయను విషయమును, పురుష (ఆత్మ) ప్రకృతుల పరస్పరసంబంధమును, పూర్ణముగ తెలియరాగా, బహుకాలము క్రమక్రమముగ ధర్మమార్గమున వర్తించి అనుభవ జ్ఞానమును సంపాదింపదగును. జీవేశ్వరుల ఐక్యమును ఒకటి రెండు అంశము లందు సాక్షాత్కరించినవారు తమ అనుభవములను తెలియపఱచి యున్నారు. వీరిమాటలందలి నిజాంశము వారివారి బుద్ధిధర్మ పరిపాకమునకు తగినట్లుండును. ఇట్లు తమతమ అనుభవములను లోకహితార్థమై తెలిపించినవారిలో అనేక అంతస్థులవారు కలరు. కొందఱు సామాన్య మునులు సిద్ధులు ఋషులును మనము తెలిసి కొనవలసిన తత్త్వముల గుఱించియు మనమాచరింపవలసిన ధర్మ ములగుఱించియు తమ అనుభవములను తెలియజేసియున్నారు. ఇట్టి వారి మాటలు వేదము మొదలగు శాస్త్రరూపముగ మనకు లభించి యున్నవి. ఈ ఋషులలో తారతమ్యము గలదు. వారిలో కొందరును

ఈశ్వరునివలె సర్వజ్ఞులుకారు. కొన్ని సందర్భములందు ఇదేవిషయము మున జగదీశ్వరుడగు భగవంతుడే సాక్షాత్తుగ జనులకు ఉపదేశము జేయును. భగవద్గీత మొదలగు గ్రంథములందు అట్టి యుపదేశము సంగ్రహింపబడియున్నది. కావుననే భగవద్గీతయందు వేదముల కంటెను హెచ్చు గౌరవమును మహాజ్ఞానులు చూపుట కలదు. అది యుక్తమేను. వేదవాక్యములు సామాన్యఋషులద్వారా వెలువడినవి. భగవద్గీతయో తేనో జగన్నియామకుడగు భగవంతుడు శ్రీకృష్ణుడుగ నవతరించి సాక్షాత్తుగ అర్జునునకు ఉపదేశించిన తత్త్వములను బోధించునది.

## మతస్థాపకులు

13. ఆగమరూపమగు నిట్టివాక్యములకు ఆయా ఆచార్యులు వేర్వేరుగ వ్యాఖ్యానము చేయుదురు. దీనికొక యుదాహరణము. వేదము, ఉపనిషత్తు, గీత, పురాణము, మొదలగు ఈశ్వర–ఋషి ప్రోక్తములగు ఆగమవాక్యములకు శ్రీశంకరాచార్యులు, శ్రీరామానుజాచార్యులు, శ్రీమధ్వాచార్యులు మొదలగు వారు ఆయాకాలములందు వేఱువేఱుగ వ్యాఖ్యానము చేసి యున్నారు. అందునకు గారణ మేమనగా— వేదోక్త తత్త్వములను అట్టి ధర్మములను జనులు అపుడపుడు అన్యథా గ్రహించుదురు. ఒక్కొక్క కాలమున ఒక్కొక్క అంశమును సరిచేయవలసి వచ్చును. ఒకానొక కాలమున జీవేశ్వరుల ఐక్యమును దృఢముగ చెప్పవలసి యుండెను. అపుడు శ్రీశంకరాచార్యులు అవతరించిరి. మఱియొక సమయమున జీవేశ్వరుల నియమ్యనియామక భావమును ఒత్తి చెప్పవలసియుండెను. అపుడు శ్రీరామానుజాచార్యులు అవతరించిరి.

తరువాత కొంతకాలమునకు జీవేశ్వరతారతమ్యమును జీవులపరస్పర తారతమ్యమును ఒత్తి చెప్పవలసివచ్చెను. అపుడు శ్రీమధ్వాచార్యులు అవతరించిరి. ఇట్లు ఒక్కొక కాలమందు అప్పటిజనుల బుద్ధిపరిపాకమునుబట్టి ఒక్కొక అంశమును ప్రధానముగ చెప్పవలసియుండినందున ఆయంశము స్పష్టమగునటుల ఆగమవాక్యములకు వ్యాఖ్యానము చేయవలసివచ్చెను. వాస్తవమున ఆచార్యులు ఉపదేశించిన అంశములన్నియు ఆగమవాక్యములందు ప్రత్యక్షముగనో ప్రకారాంతరముగనో సూచింపబడియే యుండును.

## మతభేదములు

14. ఆత్మానుభవముగలవారు తత్త్వార్థముల నుపదేశించిన వాక్యములను చదువువారికి వారివారి ప్రాచీన బుద్ధిసంస్కారముబట్టి భిన్నభిన్నముగ అర్థమగును. ఒకేవాక్యమునకు ఒకదృష్టితో చూచినయెడల ఒకవిధమైన అర్థముతోచును; మఱియొక దృష్టితో చూచువారికి వేఱర్థము తోచును. ఆగమవాక్యములను ప్రత్యగ్దృష్టితో, అనగా అంతరాత్మానుభవదృష్టితో, చూచువారికి తోచు అర్థమే వేఱు. పరాగ్దృష్టితో, అనగా కేవల బాహ్యప్రపంచదృష్టితో, చూచువారికి తోచు అర్థమే వేఱు. బాహ్యప్రపంచానుభవమునే ఆధారముగ చేసికొని కేవలయుక్తిచే ఋషిప్రోక్తములగు ఆగమవాక్యముల తత్త్వార్థమును బోధించువారిలోను పరస్పర మతభేదములు కనుపడుచున్నవి. వారివారి పూర్వవిద్యాభ్యాసమును బుద్ధిసంస్కారమును భిన్నభిన్నములుగ నుండుటయే అట్టి మతభేదములకు కారణము. ఇదిగాక, మనుష్యుని బుద్ధియందు

స్వభావమునే అనేకలోపములు గలవు. కేవల మనుష్యుని బుద్ధి ఒకక్షణమున ఒకపదార్థముయొక్క ఒక అంశమునే గ్రహింపగలదు. ఆ యొకఅంశమునుగూడ సమగ్రముగ గ్రహింప జాలదు. ఒక అంశమును గ్రహించునపుడు ఇతరాంశములు గోచరముకాకుండుటబట్టి వస్తుస్వరూపమంతయు ఏకక్షణమున కేవల మనుష్యునిబుద్ధికి గోచరముకానేరదు. కావున సామాన్య మనుష్యుడు స్వబుద్ధిచే గ్రహించి ఊహించు అంశము తత్త్వార్థమందలి ఒకే అంశము. ఇదిగాక మనుష్యులబుద్ధి రాగద్వేషయుక్తముగ నున్నది. వారివారియందలి రాగద్వేషములు నానాముఖముగ నుండుటవలన వారివారి బుద్ధికి గోచరమగు అంశము నానా ప్రకారముగ మార్పుజెందును. సామాన్య మనుష్యుల బుద్ధియందు ఇట్టి దోషములుండుటబట్టి ఒకే శాస్త్రమునకు వారువారు వారివారి బుద్ధికి తోచినటుల అనేకప్రకారములుగ అర్థము చేసియున్నారు. కాబట్టి అనేకమతసంప్రదాయములును అనేక దర్శనములును గలిగి ప్రచారమున నున్నవి.

## మూలతత్త్వ విచారము

16. వేదము, ఇతిహాసము, పురాణము, తంత్రము, ఆగమము, ఈ మొదలగు శాస్త్రముల మూలకముగ మనకు తత్త్వోపదేశముచేసిన దేవతలు, మహర్షులు, సిద్ధపురుషులు, వీరు నానా అంతస్తులవారు. వారి జ్ఞానధర్మసంపత్తులలో పరస్పర తారతమ్యము విశేషముగ నున్నది. ఇట్టివారిముఖముగ వచ్చిన ఆగమవాక్యములకు వ్యాఖ్యానము చేసినవారిలోను బుద్ధిజ్ఞానసంస్కారములందు పరస్పర

తారతమ్యము పెక్కు గలదు. ఇదంతయు మనకు తెలిసియుండుటబట్టి, ఒకే శాస్త్రసముదాయమును ఆధారముగ జేసికొని నానామతములును నానాదర్శనములును పుట్టియుండుటను చూడగ మనకు అంత ఆశ్చర్యము గలుగలేదు. మనమేమో ఆ యన్ని మతములకును అన్ని దర్శనములకును ఆధారభూతమై సర్వసంమతిమగు పరమధర్మములను పరమార్థ తత్త్వములను తెలిసికొనవలెనని విచారము చేయుచున్నాము. కొందఱేమో ఆ నానా మత దర్శనములందలి పరస్పరభేదములనే పెద్దవిగనెంచి వానిలో ఎంతటి సామ్యమును కనిపెట్టుట యసాధ్యమని తలచియున్నారు. అట్టివారు అమతములలో ఏదోయొక మతమునవలంబించి ఇతర మతములవారిని భ్రాంతులని యెంచుదురు. అథవా, ఇట్టి మతభేదములకు ఆస్పదమిచ్చు మూలశాస్త్రమే అసత్తని భావించి దానినే విడనాడుదురు. మతభేదములు ఇట్లుపుట్టునవని తెలిసినవారు మాత్రము మూలార్థము విచారించి మూలధర్మముపై దృష్టినుంచి మతభేదములన్నియు ఆ మూలధర్మమునకు సహకారులనుటను గ్రహించి నిర్మత్సరులై వర్తింతురు. మతభేదములలోపల మూలధర్మమునకు అవిరుద్ధమగు మతము నేదైనయొకటిని అవలంబించి ఆమతప్రకారము శ్రద్ధతో వర్తించునతడు కృతార్థుడగుననుటలో ఏమియు సంశయము లేదు.

# III. బ్రాహ్మణధర్మము

## బ్రహ్మనిష్ఠుడు బ్రాహ్మణుడు

16. నానామతములవారును నానాదర్శనములవారును జీవేశ్వరుల ఐక్యమెట్టిదను విషయమున పరస్పరము ఎంత భిన్నాభిప్రాయము గలవారైనను ఒక ముఖ్యాంశమున మాత్రము ఏకాభిప్రాయులుగ నున్నారు. ముక్తి (అమృతత్వము, జన్మమరణరాహిత్యము) కోరు నతడు ఈశ్వరునియందు ఐక్యమును పొందవలెననియు, ఈశ్వరున కనుకూలముగ తన వ్యాపారములన్నిటిని యావచ్ఛక్తి చేయుటచే ఆ ఐక్యమును పొందుదురనియు, అందఱు ఒప్పియున్నారు. ఈ జగదీశ్వరునే బ్రహ్మయనియు ప్రజాపతియనియు వేదము చెప్పునది. అభ్యుదయ నిశ్శ్రేయసముల గోరునతడు బ్రహ్మకనుకూలుడుగ బ్రహ్మపరుడై బ్రహ్మనిష్ఠుడై బ్రహ్మభక్తుడై వర్తించుటచే బ్రాహ్మణుడన బడు. అతని నిష్ఠ ఉపనయన కాలముననే ఆరంభించును. ఉపనయనము మొదలు బ్రహ్మచారి ఆహారవిహారములందు నియమనిష్ఠుడై ప్రజాపతిబ్రహ్మను ఉపాసించును. ఆయా మంత్రములను అధ్యయనము చేసి జపించుటవలన ప్రజాపతియొక్క అంశభూతులైన ఇతర దేవతల అనుగ్రహమును సంపాదించును. తరువాత గృహస్థుడై ప్రజాపతిని ఇతర దేవతలను మంత్రములచే ఆహ్వానముచేసి వారి వారి శక్తివిశేషములను తనయందు ఆవాహనముచేసికొని లోకపాలనార్థము వారు చేయదగు పనులలో తానును శక్తికొలది సహాయపడును. ఇట్లు ప్రజాపతి బ్రహ్మను ఉపాసించుచు అతనికి అనుకూలుడుగనే వర్తిం

చుటచే బ్రహ్మచారియు గృహస్థుడును ప్రాజాపత్యాశ్రమస్థులని శ్రుతిస్మృతుల వ్యవహారము కలదు.

బ్రాహ్మణుని ముఖ్యకర్తవ్యము ఋణత్రయము దీర్చుట

17. ముక్తి (అనగా—జన్మమరణ బాధ విమోచనము) గోరువాడు మొదట ఈమనుష్యజన్మముననే తగిన సాధనముల నభ్యసింపవలెను. మొదట ఈ భూలోకబంధములను తప్పించికొనినగాని ఈశ్వరున కును అతనిచే నియమితులైన లోకపాలులకును అనుకూలముగ వర్తించి అన్నివిధముల పూర్ణసహాయము చేయ నలవికాదు. మొదట ఈ లోక వ్యవహారములందు వారికి సహాయపడి ఈ లోకపు బంధముల దప్పిం చికొనవలెను. ఇది మనుష్యుని ప్రథమకర్తవ్యము. దీనినే ఋణ త్రయాపాకరణము (మూడు ఋణముల దీర్చుట) యని మనుస్మృతి చెప్పుచున్నది. మోక్షముగోరు బ్రాహ్మణుడు మొదలు అవశ్యముగ మూడుఋణముల దీర్చవలెనని మనుస్మృతిలో నిట్లు చెప్పబడి యున్నది—

ఋణాని త్రీణ్యపాకృత్య మనో మోక్షే నివేశయేత్ ।
అనపాకృత్య మోక్షం తు సేవమానో వ్రజత్యధః ॥ (౬—౩౫)

"మూడు ఋణముల దీర్చియే బ్రాహ్మణుడు మోక్షమున మనస్సునుంచదగును. ఋణముల దీర్చక మోక్షమార్గమును సేవించు వాడు అధోగతి జెందును."

ఈ మూడు ఋణము లెవ్వి, వాటి నెట్లు తీర్చదగును, అనుదానిని శ్రుతి యిట్లు చెప్పుచున్నది—

జాయమానో వై బ్రాహ్మణః త్రిభిర్ఋణవా జాయతే బ్రహ్మ
చర్యేణ ఋషిభ్యో యజ్ఞేన దేవేభ్యః ప్రజయా పితృభ్యః।
ఏష వా అనృణో యః పుత్రీ యజ్వా బ్రహ్మచారివాసీ॥

(తైత్తిరీయసంహిత, ౬–౩–౧౦)

“బ్రాహ్మణుడు పుట్టుచునే మూడు ఋణములతోకూడ పుట్టును. ఋషులకు బ్రహ్మచర్యమును దేవతలకు యజ్ఞమును పితృులకు సంతతిని ఇచ్చి వారి అప్పులను తీర్చదగును. ఎవడు పుత్రవంతుడో యజమును చేసినవాడో బ్రహ్మచారిధర్మమున వసించువాడో (అథవా, బ్రహ్మచారులను తనవద్ద నుంచికొనిన వాడో) అతడే ఋణవిముక్తుడు.”

లోకపాలనార్థమై ప్రజాపతి నియమించిన అధికారులే దేవ–ఋషి–పితృులనువారు. వారు మానవకోటియొక్క పురోభివృద్ధిని కనిపెట్టియుండువారు. ప్రాణుల మనస్సు మొదలగు ఇంద్రియములను అభివృద్ధిచేయుట దేవతలపని. ఆత్మనిష్ఠ ధర్మనిష్ఠలను అభివృద్ధిచేయుట ఋషులపని. స్థూలశరీర సంస్కారము పితృుల పని. ఈ మూడు అంశములందును దేవ–ఋషి–పితృుల అనుగ్రహము వల్లనె మానవుడు ఇప్పటి అభివృద్ధిని చెందియుండుట. కావుననే వారికి అతడు ఋణియై యున్నాడని చెప్పుట. లోకపాలకులు ఈ లోకమున మనుష్యజాతిని బహుకాలముగ అతి ప్రయత్నపూర్వకముగ పెంచియుండుటచేతనే, ఈ దేహబంధమునుండి విడుదల పొంది శాశ్వతపదమును చేరవలెనను ఇచ్ఛ మనుష్యునికి పుట్టియున్నది.

## ఋణత్రయము దీర్చు విధము

18. బ్రాహ్మణుడైనవాడు ఆలోకపాలకుల అనుగ్రహముచే ఇప్పటి తన అభివృద్ధిస్థితికి వచ్చియుండుటబట్టి తన శక్తినంతయు వారి యుద్దేశమున కనుసారముగ వినియోగించవలెను. ఈశ్వర సంకల్పానుసారముగ ప్రపంచమున మానవుని పురోభివృద్ధిమార్గమున నడిపించుట యే ఈ లోకపాలకుల ఉద్దేశము. బ్రాహ్మణుడును ఆ యుద్దేశము ననుసరించి పనిచేసి లోకపాలకులకు సహాయపడవలెను. ఇట్లు ఈశ్వర సంకల్పానుసారముగ పనిజేయు బ్రాహ్మణునకు జీవేశ్వరైక్యము అనుభవగోచరమగును. అదెట్లనగా—

ఈలోకమున దేవ-ఋషి-పితృలు చేయవగు పనులు ఈశ్వరుని ముప్విధ స్వభావమునకు అనుగుణముగను, అతడుచేయు ముప్విధ కార్యములలో నొకొ్కకటిగను ఉండును. కావున ఈశ్వరునకును లోకపాలురకును ఎల్లపుడు అనుకూలముగ ఈ ముప్విధ కార్యములను చేయుటచే త్రిమూర్తియగు ఈశ్వరునకును ఈశ్వరాంశభూతుడగు జీవునకును ఉండు పరస్పర ఐక్యము బ్రాహ్మణునకు ఈ లోకముననే అనుభవ గోచరమగును.

ఋషులకు సహాయపడుటయనగా బ్రహ్మచర్యనియమమున నుండుట; బ్రహ్మదృష్టితో వర్తించుట; ఆత్మావలోకనము చేయుట; శరీరేంద్రియసంఘాతమును ఆత్మవశముగ వర్తించునటుల చేయుట; జీవరూపుడగు ఆత్మ తన శరీరేంద్రియములను తన సంకల్పమును నెఱవేర్చదగిన సాధనములగునట్లు చేసికొనుట. ఇట్టి బ్రహ్మచర్యము శివమూర్తియగు ఈశ్వరుని చిన్మయస్వభావము ననుసరించిన జీవా

త్మని వ్యాపారము. దీనిచేతనే చైతన్యము జడపదార్థమును తననుండి ప్రత్యేకించి తానే దానికి ప్రభువుగ వర్తించుట.

దేవతలకు సహాయపడుట యనగా యజ్ఞముచేయుట. యజ్ఞమనగ — మనుష్యుడు తనలో లీనమైయుండు శక్తివిశేషముల వృద్ధి పఱచుకొని వానిద్వారా బయిట బ్రహ్మాండముననుండు శక్తులను వశపఱచుకొని తన్మూలకముగ లోకోపకారార్థమగు పనులను చేయుటయు సామాన్యముగ ప్రాణివర్గ పురోభివృద్ధికి సహాయపడుటయు. ఇట్లు శక్తివిశేషముల సంపాదించికొని వాటిని వివేకముతో వినియోగపఱచుటచే విష్ణుమూర్తియగు ఈశ్వరుని సత్తారూపమగు స్వభావము జీవాత్మగతమై అనుభవమునకు వచ్చును. ఈ రూపము చేతనే చైతన్యము జడపదార్థములందు వ్యాపించి వానిని ధరించి యుండుట.

సత్సంతానోత్పాదనచే మనుష్యుడు పితృలకు సహాయపడును. ఈ కార్యము పూర్తికావలెనననియెడల ఔరస పుత్రపుత్రికలను ఉత్పాదనచేయుట మాత్రమే చాలదు. చుట్టుపట్టునుండు వర్ధిష్ణులగు బిడ్డలకు తాను సంపాదించిన ఆత్మనిష్ఠను ధర్మనిష్ఠను నేర్పవలెను. అట్టి బిడ్డలు బ్రాహ్మణుని ధర్మసంతానమునకును విద్యాసంతానమునకును చేరుదురు. ఇట్టి సంతానములను ఉత్పాదన చేయుటవలన బ్రహ్మమూర్తియై సృష్టిచేయు ఈశ్వరుని ఆనందస్వభావము జీవాత్మయందు ప్రకాశమగును. ఎల్లపుడు బయిట ప్రసరించి వృద్ధియగుటయే ఆనందస్వభావము.

# IV. బ్రహ్మచర్యాశ్రమము

## ఉపనయనము

19. ఇట్లు సంగ్రహముగ చెప్పిన మూడు సాధనములను ఇక కొంచెము విస్తారముగ వివరించెదను. ముముక్షువు జ్ఞానార్థియై, ధర్మమార్గమున కొంతదూరము నడిచియున్న ఆచార్యుని, యాశ్రయించును. అంత ఆచార్యుడు శిష్యునకు మొదట "కోసి కోనామాసి" అని జీవేశ్వరుల ఐక్యమును బోధించును. 'కః' అనగ ఇంద్రియాతీతుడగు బ్రహ్మ, ప్రజాపతి. "నీవు ప్రజాపతి (బ్రహ్మవు), నిన్ను ప్రజాపతి (బ్రహ్మ) యనిచెప్పదగు" అని ఆ మంత్రవాక్యముయొక్క అర్థము. ఇట్లు శిష్యునకు స్వస్వరూపమును బోధించి తరువాత ఆచార్యుడు తాను ఉపాసించు ప్రజాపతి మొదలగు దేవతలను యథావిధిగ ఆహ్వానముచేసి వారి అనుగ్రహమును శిష్యునిపై ఆవాహనము చేసి శిష్యుని ఆదేవతలకు సంరక్షణార్థమై సమర్పించును.

## ఆచార్యశుశ్రూష

20. ఇవ్విధముగ ప్రజాపతి మొదలగు దేవతలయొక్కయు ఆచార్యునియొక్కయు అనుగ్రహమునకు పాత్రుడై బ్రహ్మచారి ప్రథమసాధనమును అభ్యసించును. ఆచార్యుడు చెప్పినవిధముగ దేహమునకు సాత్త్వికాహారమిచ్చి దేహేంద్రియములను తనవశమున నుంచికొని ఆచార్యుని శుశ్రూషకు కావలసిన పనులను వానిచే చేయించుచు అట్టిపనుల చేసినతరువాత తన ఇష్టప్రకారముగ వానికి విరామమిచ్చుచు దేహేంద్రియములను క్రమక్రమముగ జయించుచు

వచ్చును. ఆ జయము సిద్ధించుచురాగా తాను ఈశ్వరాంశభూతుడగు ఆత్మయనునది క్రమముగ కొంచెముకొంచెము అనుభవగోచరమగుచు వచ్చును. బ్రహ్మచారి తన స్వంతయోగక్షేమములనేమియు గమనించక ఎల్లపుడు ఆచార్యుని మనస్సును కనుగొని అతని శుశ్రూషయందే ఆసక్తుడైయుండును. ఆచార్యుడును తన స్వంతప్రయోజనము కాంచక ఈశ్వరసంకల్పానుసారముగ అతని కైంకర్యమునందే ఆసక్తుడై యుండును. శిష్యుడు ఆచార్యుని మూర్తీభవించిన ప్రజాపతి బ్రహ్మగా భావించి వర్తించును. స్వార్థమును మఱచి ఆచార్యునందు కేవల భక్తిశ్రద్ధలతో వర్తించుచు తానును ఈశ్వరాంశభూతుడని దృఢముగ నమ్మి ప్రజాపతి బ్రహ్మయొక్క అనుగ్రహమునకు తాను పాత్రుడని దృఢముగ భావించుటవలన బ్రహ్మచారియొక్క అంతఃకరణమున ఈశ్వరుని చైతన్యజ్యోతిస్సు హెచ్చుగ ప్రకాశించును.

## మంత్రోపదేశము

21. ఇట్లు వర్తించు బ్రహ్మచారికి పక్వసమయమురాగా భగవంతునిచే ప్రేరితుడైన ఆచార్యుడుకాని అథవా సాక్షాత్తు భగవంతుడేకాని, అథవా దేవతాంతరుడే కాని, ముందలి ధర్మమార్గమును—ముందు భగవంతుని ఉపాసించి ఆరాధించదగిన విధమును—ఉపదేశించును. బ్రహ్మోపదేశమును విధియుక్తముగ పొంది బ్రహ్మచర్య ధర్మమును యథోక్తముగ అత్యాసక్తితో ఆచరించు బ్రహ్మచారికి ఇట్టి ఉపదేశము లభించును. ఆచార్యునివద్ద ఈ విధముగ వర్తించుటచే ఆచార్యునకును శిష్యునకును పరస్పర దేహేంద్రియ మనోవృత్తిశీలములందు సామరస్యమొదవును. అంత ఆచార్యుడు

శిష్యునకు దేవతలను ఆహ్వానముచేయదగు మంత్రములను ఉపదేశించును. ఇట్టి మంత్రములలో ప్రధానమైనది గాయత్రీమంత్రము, అనగా ఆదిత్యమండలాంతర్వర్తియగు భగవంతుని ఆహ్వానము చేయదగు మంత్రము. తరువాత క్రమముగ ఇతరమంత్రములను ఉపదేశముచేయును. ఆమంత్రములు భగవదంశభూతులగు ప్రజాపతి, అగ్ని, సోము, ఇత్యాది ఇతర దేవతలను ఆహ్వానము చేయదగినవి. శిష్యుడు ఒక్కొక్క మంత్రమును అథవా ఒక్కొక్క మంత్రవర్గమును దేవతాధ్యాన-మంత్రపురశ్చరణలజేసి సాధింపదగును. మంత్రము కార్యకారి కావలెననిన సాధకుడు మంత్రాభ్యాసకాలమున బ్రహ్మచర్యనియమమును యథోక్తముగ ఆచరింపవలెను.

## ఆత్మసిద్ధి

22. ఇట్టి బ్రహ్మచర్యాశ్రమమె ఆత్మసిద్ధియగుటకు దగిన సాధనము. అనగా బ్రహ్మచర్యనియమానుష్ఠానముచే ఆత్మయొక్క సహజమైన ఈశ్వరాంశత్వము అనుభవగోచరమగును. బ్రహ్మచర్యాశ్రమధర్మము నాచరించనివాడు దేహేంద్రియమనస్సులకు వశుడై వానితో నేకీభావమునొంది, వానిని వదలి తానుండువాడు కాడనియు అవే తాననియు భావించి వర్తించును. బ్రహ్మచారి వానిని వశపఱచుకొనుటకు యత్నించును.

## తపస్సు, అగ్ని

23. బ్రహ్మచర్యనియమానుష్ఠానమును తపస్సు అందురు—"నియమేషు తపశ్శబ్దః" (ఆపస్తంబధర్మసూత్రము ౧-౫-౧). తపస్సను శబ్దము "తపదాహే" అనుధాతువునుండి నిష్పన్నమైనది. తపస్సన

గా దహించుట. బ్రహ్మచర్యముచే అగ్ని ఉద్భవించును; మనుష్యునందలి ఈశ్వరాంశభూతమగు చిదగ్ని జ్వలించును. ఇట్లు జ్వలించిన చిదగ్ని ఇంతవఱకు అవిద్యయనుచీకటి కప్పియుండిన ధర్మమార్గమును ప్రకాశమునకు దెచ్చును. శక్తికెల్ల, తేజస్సునకెల్ల, మూలభూతుడగు ఈశ్వరుని అంశమే జీవాత్మ్మడనునది అనుభవ గోచరముకాగ సాధకునకు వీర్యము కలుగును. ఆవీర్యముచే—తనను అన్నిప్రక్కలను ఆవరించికొని, బాహ్యప్రపంచమును వశముచేసి కొనుటకై తాను జేయుప్రయత్నముల భంగపఱచు—అసురగణముల కెదుట నిలిచి యుద్ధముచేసి జయించగలడు. కావుననే ఆత్మాను భవముగల సాధకుడు వీరస్థానమును జేరియుండునని శాస్త్రము జెప్పియున్నది. ఆస్థానముననుండునతడు సర్వప్రపంచమును జయించ గలడు. అతని ప్రయత్నమునకు ఏలాటి భంగము రానేరదు. అతని కెదురు ఏమియు నుండదు. ఇట్టివాడే బ్రహ్మచర్యాశ్రమమునకు తరువాతి గృహస్థాశ్రమధర్మము నాచరింపదగువాడు. బ్రాహ్మ ణుడు ప్రతిదినము చేయు సాయంప్రాతస్సంధ్యావందనము వాని దినచర్యయందలి మహాకార్యములకు కావలసిన తేజోవీర్యముల నిచ్చుట మూలకముగ ఎట్లు సాధకముగునో, అట్లే జీవితకాలారంభ మగు కౌమారదశయందు చేయు బ్రహ్మచర్యధర్మానుష్ఠానము, అనంతరము యావజ్జీవము చేయదగు మహాకార్యములకు కావలసిన తేజోవీర్యములను ఇచ్చుటమూలకముగ సాధకమగును. బ్రహ్మచర్యా శ్రమము ధర్మభూమికయే అగ్న్యాధానమను క్రియాకలాపము యొక్క తాత్వికాంశము. వాస్తవమందు, అగ్న్యాధానమనగ చిదగ్ని యావిర్భావము. చిదగ్నియనగ పరమాత్మ్మని శివాంశము,

ఇచ్ఛాశక్తియనునది. ఇట్టి బ్రహ్మచర్యాశ్రమమందు విధియుక్తముగ సాధనచేసినవాని సంకల్పములు అడ్డిలేక సిద్ధించును. అతని ఇచ్ఛాశక్తికి ప్రతిబంధకముండదు. ఈ సంకల్పసిద్ధి వారివారి సాధనానుసారముగ నుండును.

---

## V. గృహస్థాశ్రమము

### యజ్ఞము

24. ఇట్లు బ్రహ్మచర్యాశ్రమమున దేహేంద్రియములను శుద్ధపఱిచికొని దేవతలను ఆహ్వానముచేయు విధమును నేర్చి దేవతానుగ్రహముచే లభించిన శక్తిని భగవత్సంకల్పానుసారముగ వినియోగించుటకు సిద్ధుడై బ్రహ్మచర్యనియమము నాబరగు తపస్సు నాచరించి సంకల్పశక్తిని దృఢపఱిచికొని బ్రాహ్మణుడు ధర్మమార్గమున రెండవ భూమికయగు యజ్ఞమున ప్రవేశించును. యజ్ఞమను నీధర్మభూమిక యెట్టిదనిన—ఈ ప్రపంచరూపముగ పరిణమించియుండు ఈశ్వరసంకల్పమును తెలిసి తదనుకూలముగ వర్తించి తద్ద్వారా తాను ఈశ్వరాంశుడనుటను సాక్షాత్కరించుట. యజ్ఞానుష్ఠానమనగ ఈశ్వరాంశభూతుడగు జీవునందలి దివ్యశక్తులను దేవతాహ్వానధ్యానములచే ఆవిర్భావము చేసికొని వానిమూలకముగ దేవతల కార్యములందలి సహాయపడుచు ఈలోకమందలి ప్రాణుల పురోవృద్ధిగతిని ఈశ్వర సంకల్పానుసారముగ నడపుట. ఇట్లు చేయుటచే

జీవుని దివ్యశక్తి మఱియు అభివృద్ధియగును. ఇట్టి ప్రాణిపురోవృద్ధికరమగు దివ్యశక్తియే ఆత్మయందలి చిచ్ఛక్తి, జ్ఞానశక్తి, విష్ణు-అంశము, కర్మకాండమున సోము డనునది. దీనిచే చుట్టుబట్టుననుండు సర్వపదార్థములందును ఆత్మదర్శనము లభించును.

### వివాహము—సహధర్మచారిణీ సంయోగము

25. ఇట్లు ఇచ్ఛాజ్ఞానశక్తులు ఆవిర్భవించినతరువాత బ్రాహ్మణుడు ఆటుతరువాతి ధర్మభూమికకు ఎక్కును. అక్కడ ఆత్మయొక్క ఆనందగుణము—అథవా క్రియాశక్తి—ఆవిర్భావమగును. ఇందునకై ఆతడు తనచ లెనే ఉపనయనాది సంస్కారపురస్సరముగ బ్రహ్మచర్య నియమములనాచరించి మంత్రముల సాధించి పూర్వోక్తప్రకారముగ యజ్ఞానుష్ఠానముజేయు బ్రహ్మనిష్ఠురాలగు (అనగా బ్రాహ్మణ) స్త్రీని పెండ్లిచేసికొనును. పెండ్లియనగా—సహధర్మచారిత్వప్రతిజ్ఞ; స్త్రీపురుషులిద్దరు "మనము యావజ్జీవము ఏకీభవించి ధర్మాచరణము చేయుదముగాక" అని చేసికొనుప్రతిజ్ఞ. వారుభయులు ఒకే ఉద్దేశముచే యావజ్జీవము వర్తించుదురు. పరస్పరము పూర్ణప్రీతివిశ్వాసభరితులై ఈశ్వరసంకల్పానుసారముగ సంసారచక్రమును నడపుటకై తాముచేయదగు కార్యములను ఏకాభిప్రాయులై చేయుదురు. వారిట్లు ఏకీభవించి వర్తించుటచే జనసంఘము పురోభివృద్ధిమార్గముననే నడచును. ఇదిగాక ఇట్లు బుద్ధిపూర్వకముగ శ్రమపడి భగవంతునియొక్కయు ఆతనిచే నియమితులైన లోకపాలురయొక్కయు కార్యములందు సహాయపడుటచే వారును ఈశ్వరసామ్యమును క్రమక్రమముగ పొందుచు ధర్మాతిశయముచే అభివృద్ధిస్థితికి వత్తురు.

## గృహస్థధర్మము

26. ఒకే ఉద్దేశముచే వివాహమాడి ఒకటిగచేరి ఆలుమగఁడుగ వర్తించు స్త్రీపురుషులు యావజ్జీవము ఆచరించదగు సహధర్మమున ముఖ్యమైన కొన్నియంశములు గలవు. వివాహమునకు పూర్వము నందువలెనే తదనంతరమును బ్రహ్మచర్యవ్రతముననే యుండదగు. అనగా, దేహభిన్నుఁడగు ఆత్మయందు దృష్టినుంచి ఒకక్షణమైనను దేహాత్మభ్రమను చెందక తమవ్యాపారములలో నడవదగును. ఈ బ్రహ్మచర్యవ్రతమును గృహస్థులగువారు ప్రమాదముఁజెందక గమనించి సదా నడపవలయును. ఇదిగాక వారికి మూఁడువిధముల కర్తవ్యము గలదు.

(1) మొదటి కర్తవ్య మేమనగా—యోగ్యులగు శిష్యులను బ్రహ్మచర్యమున ప్రవేశపెట్టి వారికిదగిన విద్యోపదేశమును చేయదగినది. తాము ఆచరించు ధర్మమార్గమున ఆశిష్యులను ప్రవేశపెట్టవలెను. ఇట్లు చేయుటవలన ఋషులకార్యమున తోడ్పడువారగుదురు. ధర్మమార్గమును ప్రచారపఱచుటయే ఋషులకార్యము.

(2) రెండవ కర్తవ్య మేమనగా—సత్సంతానమును ఉత్పాదన చేయుట. తమ దేహేంద్రియప్రవృత్తులను తమవశముననే దృఢముగ నుంచికొని ఆరోగ్యస్థితియందు ఋతుకాలమున తగుసమయమున మాత్రము ఆలుమగంద్రు గర్భాధానమునకై చేరదగును. కేవల కామతృప్తికొఱకుగాక లోకాభ్యుదయమునకై సత్సంతానమును ఉత్పాదనచేయుట మూలకముగ భగవత్సంకల్పమునకు సాయము చేయుటనే యుద్దేశించి భార్యాభర్తలు ఋతుకాలమున గర్భాధాన

మునకు చేరదగువారు. అట్టివారి సంతతిన ఋషులు జనింతురు. ఇట్టి సత్సంతానోత్పాదనచే పితృదేవతల కార్యమునకు సహాయమగును. పుణ్యవంతులై పవిత్రులైన జీవులకు ఈ లోకమున పురోభివృద్ధి జెందుటకు దగిన శరీరములను ఒదవించుట సర్వకాలములందును ఆపితృదేవతల కర్తవ్యము.

(3) మూడవ కర్తవ్యమేమనగా—యజ్ఞము చేయుట. అనగా దేవతలను ఉపాసించి ఆహ్వానముచేసి వారియనుగ్రహబలముచే తమ యందు లీనమైయుండు దివ్యశక్తులను ఆవిర్భావపఱిచికొని ఆశక్తులచే లోకమున సర్వప్రాణులకు హితమాచరించుట. అంతమాత్రముననే గృహస్థుల కర్తవ్యము ముగియనేరదు. తాము యజ్ఞము చేయుట కాక సర్వభూతహితార్థులగు ఇతరులకును యజ్ఞధర్మమును బోధించి వారిచే యజ్ఞము చేయించవలెను. ఇదే గృహస్థులగుఱించి శాస్త్రము విధించియుండు యాజనమను ధర్మము. ఇట్టి యజన యాజనములచే దేవతలు లోకముయొక్క యోగక్షేమార్థమై చేయు కార్యమునకు సహాయమగును. ఇవ్విధముగ గృహస్థులు కేవల స్వప్రయోజనదృష్టి వదలి లోకహితమునకే ప్రవర్తించుటచే జీవాత్మని యానందాంశము అభివృద్ధియై ఈశ్వరాంశమగు సృష్టి (క్రియా) శక్తి అవిర్భవించును.

---

## VI. ప్రవృత్తి నివృత్తి ధర్మములు

### ప్రవృత్తి ధర్మము

27. ప్రతియొక బ్రాహ్మణుడు (అనగా బ్రహ్మనిష్ఠుడు) ఈ మూడుకర్తవ్యములను అవశ్యముగ అనుష్ఠింపదగును. ఋణత్రయమును

తీర్చినవాడే భూలోకబంధమునుండి పునరావృత్తిలేక విముక్తుడు కాగలడు అని మనశాస్త్రములు చెప్పుచున్నవి. ఋణత్రయాపాకరణమను ఈధర్మభూమికయందు పూర్ణసిద్ధిని ఒకజన్మమందే పొందుటకు సాధ్యము కానేరదు. ఈభూలోకమందలి విషయములపైని వాంఛ హృదయమున ఎంత స్వల్పముగనైన ఉండువఱకును, ఇక్కడ తాను చేయదగు కార్యము కొంచెమైనను ఉన్నదని ఎంచువఱకును, స్త్రీపురుషసంయోగవిషయమగు కామము మనస్సున అణుమాత్రముండు వఱకును, బ్రాహ్మణుడు ఈ భూలోకపు బంధమును వదలించుకొనిపోవుటకు అర్హుడు కాడని నిర్ణయింపవచ్చును. ఈ భూలోకములో పూర్ణసిద్ధినొందినవాడు ఈప్రపంచమునకు పాలకుడగు, సర్వభూతమయుడగు, సర్వభూతాత్మకుడగు, ప్రజాపతియందు ఏకీభావమును పొందియుండును. ప్రజాపతివలెనె సర్వమును ఆత్మసమముగ భావించి భేదబుద్ధిలేక సమరసదృష్టిచే చూచుచు సర్వవిషయములందును రాగద్వేషరహితుడై యుండును. ఈస్థితికి వచ్చినపుడు బ్రాహ్మణునకు ఈలోకమున నేర్చుకొనదగినదేదియు నుండదు. ప్రవృత్తిధర్మము ఇక్కడకు సమాప్తమాయెను. కర్మయోగఫలము పూర్ణముగ లభించెనని చెప్పవచ్చును.

## నివృత్తిధర్మము

28. అట్టివానికి ఈ భూలోకవ్యవహారములందెట్టి సంబంధమును ఉండనేరదు. అతడు సంన్యాసియగును. నివృత్తిధర్మము నాచరించును. ప్రపంచాతీతుడగు భగవంతునే మననచేయును. అట్టివాని పురోభివృద్ధి ఇతర లోకములకు చేరినది. అతడు ఊర్ధ్వలోక

ములందు ఈశ్వరతాదాత్మ్యమును సాక్షాత్కరించుటకు గావలయు ధర్మము నాచరించును. దేహపాతమై ఈ లోకమును వదలిన తరువాత భూలోకపు బంధములన్నిటిని వదలికొనినవాడై ఊర్ధ్వలోకములందే పురోభివృద్ధికరమగు ధర్మభూమికయందు భగవత్కైంకర్యమును చేయుచుండును. ఇటులనే ముందు ముందుకు పోవుచు సర్వలోకములందును జీవేశ్వరుల ఐక్యమును సాక్షాత్కరించును. అంతట సర్వబంధవిముక్తుడై పరమేశ్వరునివలెనే నిత్యసిద్ధమగు అమృతానందమును అనుభవించును.

## పరమార్థ సంన్యాసము

29. ఇంతటి యుపన్యాసముచే సంన్యాసధర్మమున అనేక భూమికలున్నవనునది తెలియవచ్చుచున్నది కదా. వీనిపైకి యాగదీక్షయనునది మొదటి భూమిక. ఆదశలో బ్రాహ్మణునియందు అహంభావము అతిబలవత్తుగనుండును. అతని వ్యాపారములన్నియును సహజముగ బాహ్యవిషయములకడనే ప్రసరించును. అపుడు చేయదగినదేమనగా ఆవ్యాపారములన్నిటిని సన్మార్గముకడకు తిరిగింప యత్నించవలయును. అనగా, కేవల స్వప్రయోజనాపేక్షను మాని పనిచేయదగును. ఈ యుద్దేశముతో బ్రాహ్మణుడు సర్వప్రయత్నముజేసి తన లౌకికవైదికవ్యాపారములను పూర్వమువలె యావచ్ఛక్తి చేయుచు కేవల స్వప్రయోజనదృష్టిని మాత్రము వదలి ప్రవర్తించును. దీనినే కర్మయోగమందురు. ఇదే ప్రవృత్తిధర్మము, నిష్కామకర్మనిష్ఠ. శ్రద్ధతో నిరంతరము ఇట్లు కర్మయోగమున ప్రవర్తించుటచే బ్రాహ్మణుని అహంకారమమకారములు శిథిలమై అతని ఉద్దేశసంకల్పములు లోకపాలకుడగు ప్రజాపతియొక్క

ఉద్దేశసంకల్పములందు ఏకీభావమునొందును. ఈభూమికయందలి పూర్ణసిద్ధియొక్క లక్షణమేమనగా బ్రాహ్మణునకు తాను చేయు లౌకికవైదికవ్యాపారములందు అణుమాత్రముకూడ స్వప్రయోజనాపేక్ష యెట్టిదియు లేకయుండుట. అపుడు భూలోకపు వ్యాపారములన్నియు తమంతటతామే అతనిని వదలిపోవును. అపుడు ఈ లోకమును వదలిపోవుటకు అతడు సిద్ధముగనుండును. అతనికి మాత్రము ఈలోకమున సాధింపదగినదేమియు నుండనేరదు. ఇక మీదట ఈలోకమున అతడు ఏపనిచేయవలసియున్నను అది ఈ బ్రహ్మాండనాయకుడగు ప్రజాపతి చేయదగు కేవల పరప్రయోజనార్థమగు కార్యముగనుండును. వారిద్దరి ఉద్దేశసంకల్పములు ఏకరూపముగ నుండును కదా. ఇట్టి వైరాగ్యముబట్టి అతడు ఈలోకమును వదలి ఊర్ధ్వలోకములకు పోదగినవాడగును. కర్మబద్ధుడై భోగార్థమై ఈలోకమునకు మరలవచ్చి జన్మమెత్తు నావశ్యకత లేదు.

## సంన్యాసాశ్రమ భేదములు

30. ఆర్యులు తమజీవితకాలమున నాల్గవభాగమునందు సంన్యాసాశ్రమ ధర్మమును అనుష్ఠానము చేయదగునని ఇప్పటి ధర్మశాస్త్రములు విధించుచున్నవి కదా. ఇది కేవల సంప్రదాయ (సమయాచార) సిద్ధమగు విధానము. ఇప్పటివర్ణాశ్రమపద్ధతియంతయు అట్టిదే. అందున బాహ్యవేషఆచారములే ప్రధానములుగ గమనించదగినవిగ నున్నవి. ఆయుస్సున నాల్గవభాగమున ఆచరింపదగు సంన్యాసధర్మమున బాహ్యలింగములే ప్రధానములుగనున్నవి. గృహస్థులును వానప్రస్థులును ఆచరింపదగు కొన్నికర్మకలాపములనేమో సంన్యాసులు

ఆచరింపవలసినదిలేదు. కాని ఇతరవిధములగు, ఇకను హెచ్చైన, నియమములను వారివిషయమున ధర్మశాస్త్రము విధానముచేసి యున్నది. ఇంతకుపూర్వము సూచించిన ప్రవృత్తి నివృత్తి ధర్మమందలి సంన్యాసములవలె ఇదియును ఒక ధర్మభూమికయని చెప్పవలవికాదు. ఏలయనగా, ఇట్టి సంన్యాసి ఆ ఆశ్రమధర్మములను లోకవ్యవహారవ్యవస్థలకు బద్ధుడై ఆచరించునేకాని బుద్ధిపూర్వకముగ ఆనియమముల ముఖ్యోద్దేశముల దెలిసి ఆచరించువాడు కాడు. ఇట్టి సంన్యాసముకూడ ఫలకారిదే. దానివల్లను ప్రయోజనము కలదు. సామాన్యలౌకికవ్యవహారసంబంధములను వదలుటవలన సంన్యాసాశ్రమస్థునకు ఏకాంతమున వసించి తత్త్వార్థములను మననము చేయుటకు అవకాశము లభించును. ఇట్టి సంన్యాసులలోకూడ అనేక తరగతులు కలవు. కుటీచక, బహూదక, హంస, అను క్రింది తరగతుల సంన్యాసులవిషయమై శాస్త్రము బహుకర్మకలాపమును విధించియున్నది. పరమహంస, అవధూత, అను పైతరగతుల సంన్యాసులకు మాత్రము అట్టి కర్మకలాపము ఆవశ్యకము కాదు. శాస్త్రమందలి విధినిషేధములకు లోబడు ఆవశ్యకతయు వారికిలేదు. తమకు ఉచితమని తోచు పద్ధతిన సంన్యాసధర్మము ననుష్ఠింప వారికి స్వాతంత్ర్యము కలదు.

# VII. యాగాభాసము

## మూలయాగము, దాని ఆభాసములు

32. వేదోక్తయాగమును జనులు అన్యథా గ్రహించినందున అది కాలక్రమమున విచిత్రరూపముగ పరిణమించి పశుయాగమను ఘోర రూపము నొందియున్నది. వేదవిహితమగు యాగవిధానము ఇట్టి ఘోరకృత్యమునకు మూలముగ నున్నదనుటను నమ్ముట అంత సులభము కాదు. అయితే వేదముననే ఆ ఘోరాకారము యాగమున కెట్లు సంభవించెననుట స్పష్టముగ నిరూపింపబడి యుండుటబట్టి దానిని మనము నమ్మవలసియున్నది. యాగదీక్షను గురించి వేదము చెప్పు దానిని కొంచెము గమనించిన ఈ యంశము విశదపడును. యాగపు మూలవిధానమున దీక్షితుడు దేవునకు తననే సమర్పణచేసి కొనును; స్వార్థత్యాగము చేసి తాను వేఱొకడను భావమును వదలివేయును. ఈశ్వరుడును పరమాత్మయు సర్వాత్మయునగు ప్రజాపతిబ్రహ్మ యొక్క కైంకర్యమునకు అల్పమగు తన జీవితమును సమర్పించుట ద్వారా తన జీవమానమును పవిత్రము చేసికొనును. అతని దృఢసంకల్ప మిట్టిది, అది యావజ్జీవము అనుష్ఠేయ మగునది. దీక్షాకాలమున ఇట్టి సంకల్పమును వట్టిమాటలతో నాడి తరువాత ఆలాగున నడుచుటకు అశక్తులగువారు అనేకు లుండుదురు. అట్టివారు తాము వట్టిమాటలచే చేసిన ప్రతిజ్ఞను ఎదోయొకవిధమున నెరవేర్ప యత్నింతురు. ఎట్లనగా—వారు తమకుజేరిన గోవు మొదలగు ఒక ప్రాణిని దేవుని కైంకర్యమునకై సమర్పించి తాము చేయదగు కైంకర్యమును

ఆ గోవు మొదలగునది చేయునని భావించి తాము స్వతంత్రులమైతి మనియు కృతార్థులైతిమనియు భావింతురు. అగ్నిహోత్రకాల మున గోక్షీరాహుతి హోమము చేయుట యీభావననే సూచింపు చున్నది. ఇట్టి హోమముచే అగ్నిరూపుడగు ఈశ్వరునికి ప్రీతియగు ననియు, తాము మిగిత కాలమున స్వప్రయోజనార్థములగు పనుల జేసికొనవచ్చుననియు, స్థూలదృష్టివారు నమ్మియున్నారు. ఆ హోమము సూచించు యాగపరమార్థతత్వము సూక్ష్మదృష్టితో జూచు వారికే గోచరము కాదగును. స్థూలదృష్టివారికిగూడ ఆ గోవు మొద లగు ప్రాణిని చంపి దానిమాంసమునే హోమము చేయదగినదను భావము మొదట పుట్టియుండలేదు. ఆ భావము పరిణామాంతరమున పుట్టినయది. అదెట్లనగా—తన బదులుగ గోవు మొదలగు ప్రాణిని అగ్నిహోత్రహోమాది దేవకార్యమునకు సమర్పించి తాను స్వతంత్రు డుగ స్వప్రయోజనపరుడై ప్రవర్తింపవచ్చునను భావము వదలిపోయి తత్స్థానమున వేఱొకభావన కలిగె. అదెట్టిదన—గోవు వృత్రస్థాన మున నుండునది. వృత్రుడనువాడు ఒక అసురుడు. అనగ కేవలతామస ప్రకృతియగు ఒక వ్యక్తివిశేషము. వృత్రాసురుని ఇంద్రుడు సంహ రించెననునది పురాణేతిహాసములవల్ల తెలియవచ్చు అంశమేకదా. యాగమున ఇంద్రస్థానమున దీక్షితుడుండును. కాబట్టి ఆ దీక్షి తుడు యాగమునకై యుద్దిష్టమగు గోవును వధించి దానిమాంసమున ఒక భాగమును దేవతలకు సమర్పించి శేషమును దీక్షితుడును అతనికి సహాయముగనుండు ఋత్విక్కులును భుజించుట ఉచితమను భావన కలిగెను.

## శ్రుతిప్రమాణము

33. వేదవిహితమగు ఆత్మసమర్పణమను యాగమే ఇట్టి పశువధరూపముగ పరిణమించి యుండునది వేదవాక్యమునుండియే తెలియవచ్చును. ఆ వేదవాక్యమును ఉదాహరించి వివరించెదను.

౧. అసోమం వహంతి । అగ్నినా ప్రతితిష్ఠతె । తౌ సంభవంతౌ యజమాన మభిసంభవతః । పురా ఖలు వా ఏష మేధా యాత్మాన మారభ్య చరతే యో దీక్షితః ॥

౨. యదగ్నీషోమీయం పశుమాలభతే ఆత్మనిష్క్రయణ ఏవాస్య సః । తస్మాత్ తస్య నాశ్యం । పురుష నిష్క్రయణ ఇవహి ॥

౩. అథోఖల్వాహుః — అగ్నీషోమాభ్యాం వా ఇంద్రో వృత్రమహన్నితి । యదగ్నీషోమీయం పశుమాలభతే వార్త్రఘ్న ఏవాస్య సః । తస్మాద్వాశ్యం ॥

(తైత్తిరీయసంహితా ౬-౧-౧౧)

ఈ ప్రకరణమున మూడంశములు గలవు. ఆ మూటిని తెలుపు వాక్యములు వేర్వేఱుగ మూడు భాగములుగ విభజింపబడి యున్నవి. వానియందు మొదటిది యాగముయొక్క పరమార్థస్వరూపమును తెలుపునది. రెండవదానిలో యాగముయొక్క మొదటి పరిణామము సూచింపబడియున్నది. అదేమనగ, దీక్షితుడు తనబదులుగ ఒక పశువును దేవునకు సమర్పించుట. మూడవభాగమున యాగముయొక్క రెండవపరిణామము సూచితముగ నున్నది. అదేమనగ, పశువును వధించి దానిమాంసమును కొంచెము దేవునకు సమర్పించి

మిగతను తానును ఋత్విక్కులును తినదగునను భావము దీక్షితునకు గలుగుట.

## పరమార్థయాగము

ఇక మొదటిభాగమును వివరించెదను. ఆభాగపు వాక్యమున కర్థమేమనగా—

"సోముని అగ్నిప్రక్కకు తెత్తురు. సోముడు అగ్నితోజేరి స్థిరముగ నిలిచియుండును. అట్లు స్థిరభూతులగు అగ్ని—సోములు యజమానునందు స్థిరముగ నుండుదురు. పూర్వము దీక్షితుడగువాడు యజ్ఞము చేయునపుడు తన్నే దేవునకు సమర్పించికొని దేవుని ప్రయోజనార్థమయియే వర్తించువాడు."

దీనితాత్పర్యమును సూచించెదను—అగ్ని అనగా రుద్రుడు. సోమడు అన విష్ణువు. దీక్షితు డగువాడు శరీర—ఇంద్రియ—మనస్సులను—స్థూలసూక్ష్మ దేహములందు ఆత్మభావమువదలి దేహముల యజమానుడగు జీవుడే తానని భావించుటవలన త్రిపురదాహియగు రుద్రుడట్లుండును. అట్టివానియందు చిదగ్నియను రుద్రాంశము అభివ్యక్తముగ నుండును. ఆదేహములందు ఆత్మభావమును వదలి తాను ఈశ్వరాంశభూతుడు అని తెలిసి సర్వభూతములను తనవలె చూచి ఈశ్వరుడెట్లో యటుల సర్వభూతహితార్థమై వర్తించునతడు సర్వాంతర్యామియై సర్వమయుడగు విష్ణుని అంశమును తనయందు అభివ్యక్తి చేసికొనును. ఇట్లు తాను ఈశ్వరాంశభూతుడని తెలిసి సర్వభూతహితార్థమై వర్తించువానియందు రుద్ర—విష్ణువుల అంశములు స్థిరముగ నిలుచును. ఈరెండు అంశములు చేరని పక్షమున ఏ ఒక అంశమును

స్థిరముగ నిలువజాలదు. యాగదీక్షితుడు ఈరెండు అంశములను తన యందు స్థిరపఱచుకొనియుండును. అతడు తాను దేహమాత్ర పరిచ్ఛిన్నుడను భావమును వదలి భగవదంశభూతుడను భావమును గ్రహించి భగవదర్థమై తనను సమర్పించినవాడగును. ఈలాగున ఆత్మస్వరూపమును తెలిసి తనను భగవంతునకు సమర్పించికొని ఈశ్వరానుకూలుడై సర్వభూతహితార్థియై వర్తించుటయే యాగదీక్ష యొక్క పరమార్థ స్వరూపము.

### యాగముయొక్క ప్రథమ పరిణామము—పశుసమర్పణ

రెండవ భాగపు వాక్యమున కర్థమేమనగా—

"అగ్ని—సోములకు పశువును సమర్పించును గదా! అందుచే యజమానుడు తనకు బదులుగ మూల్యమునొసంగి తనను పరాధీనతనుండి తప్పించికొనిన వాడగును. కావుననే ఆపశువుయొక్క మాంసమును తినగూడదు. అది పురుషుని స్థానమందుండు మూల్యము వంటిది కదా?"

దీని ముఖ్యతాత్పర్యమును వివరించెద—పరమార్థయాగమున దీక్షితుడు తననే దేవునకు సమర్పించికొని దేవునికార్యమునే చేయుటకు బద్ధుడై యుండును గదా. ఆత్మ నిజస్వరూపమును తెలిసి ఈశ్వరానుకూలురై లోకహితార్థముననే వర్తింపనిచ్ఛయించు ముఖ్యాధికారుల ప్రవృత్తి యిట్టిది. ఇట్టి మనఃపరిపాకము లేక కేవల బాహ్యక్రియారూపమగు యజ్ఞమున ప్రవర్తించువారు సర్వకాలములందును ఈశ్వరకైంకర్యముననే ప్రవర్తించుటకు ఇష్టపడరు. వారు దేహాభిమానులై స్వార్థపరులుగనే వర్తింతురు. దీక్షాకాలమున కొన్నిదినములు మా

త్రము కేవల దేహార్థములగు వ్యాపారముల అతిప్రయత్నముచే వదలి ఆహారవిహారములందు నియమముతో నుండినను ఆకొంచెకాలము గడిచిన తరువాత స్వతంత్రులై స్వప్రయోజనార్థమగు కార్యములందే ప్రవర్తింప నిచ్ఛగలవారగుదురు. అంత తమస్థానమున తమకు చేరిన ఒకపశువును దేవకార్యమునకై యుంచి తాము ప్రతిదినము సాయం ప్రాతఃకాలములందు ఆపశువుయొక్క క్షీరమును అగ్నిహోత్రమున హోమముచేసి మిగతకాలమున స్వార్థముగనే పనిచేయుచుందురు. పశువిషయమున ఇట్టి భావనగలవారు ఆపశువుయొక్క మాంసమును తాము తినగూడదని యెంచుట యుక్తమేకదా. ఏలయనగా ఆ పశువు యజమానునకు బదులగు మూల్యవస్తువైనందున దానిని యజమానుడు తినినయెడల ఇచ్చిన మూల్యమును వెనుదీసికొనినట్లు కాలేదా? ఇది గాక, ఆ పశువు యజమానునకు బదులయినందున దానిని తిన్నయెడల యజమానునే తిన్నట్లగునను భావనయు ఉండె. ఇట్లు యాగముయొక్క ముఖ్యార్థము అదృశ్యమాయెం. అయినను ఇట్టి యాగమున పశువధకు అవకాశ ముండలేదు.

### యాగముయొక్క రెండవ పరిణామము—పశువధ

36. వేరువిధమగు భావనవలన యాగము పశువధరూపమున పరిణమించె. ఆ భావన పైయుదాహరించిన శ్రుతివాక్యముయొక్క మూడవ భాగముచే సూచితమై యున్నది. ఆ వాక్యభాగముయొక్క అర్థమేమనగా—

"కొందరు వేఱువిధముగ చెప్పుదురు. ఎట్లనగా—అగ్ని—సోములకు గాను ఇంద్రుడు వృత్రుని వధించె. యజమానుడు అగ్ని—సో

ములకు పశువును సమర్పించుట యనగా ఇంద్రుడు వృత్రుని వధించు వ్యాపారమే యైనందున దానిమాంసము భక్షింప దగినదే.”

అగ్ని, సోముడు, ఈ మొదలగు దేవతల యోగక్షేమార్థమై వృత్రాసురుని ఇంద్రుడు వధించెనని ఇతిహాసము కలదు. అధ్యాత్మ ధర్మశాస్త్రమున దీని యర్థమేమనగా—అగ్ని, సోముడు (అథవా, రుద్రుడు, విష్ణు) అను పరమాత్ముని అంశములను తనయందు అభివ్యక్తిచేసికొనగోరు సాధకుడు దేహత్రయమందలి ఆత్మభావమును వదలును. దీక్షితుడు దేహాత్మభావమును వదలుటయే ఇంద్రుడు వృత్రాసురుని వధించుట యనునది. దీక్షితుడే ఇంద్రుడు. దేహత్రయమును వశపఱిచికొని తన ధర్మానుష్ఠానమునకు సాధనముగ జేసికొనుటచే యజమానుడు దేహత్రయమునకు ప్రభువుగ నుండును. దేహమందలి ఆత్మాభిమానమే వృత్రుడు. వృత్రుడనగా ఆవరించుకొనియుండువాడు. దేహాభిమానముచే ఆత్మయొక్క నిజస్వరూపము మూయబడును గాన దేహాభిమానమును వృత్రాసురుడనదగు. దేహాభిమానము వదలి ఆత్మనిజస్వరూపమును కనిన దీక్షితుని, వృత్రాసురుని వధించిన ఇంద్రు డనవచ్చును. పశువు కేవల దేహాత్మాభిమాని కావున పశువును వృత్రుడనుట యుక్తమేకదా. ఇట్లు కొందరు యాగసంబంధియగు పశువును వృత్రస్థానమున నున్నదని భావించి అది వధించదగినదే యని యెంచి దానిమాంసమును కొంచెము దేవతలకుగాను అగ్నియందు హోమముచేసి శేషమును తామే భుజింతురు. ఇట్లు చేయుటచే యజమానుని వైరులు హతులైరనియు భావించుదురు. యాగమున పశువధకు అవకాశము గలుగుటకు ఇట్టి భావనయే కారణము. యాగముయొక్క ముఖ్యార్థమేమో

ప్రాణివధ కానేరదు. దేహాత్మభావమును వదలి ఈశ్వరానుకూలముగ సర్వభూతములకు హితముచేయుటయే యాగము. ఈ యర్థమును గ్రహించి తదనుసారముగ ఆచరింపలేనివారు దేవునకు పశువు నొకటిని సమర్పించి ధన్యులైతిమని భావింతురు. అథవా, ఆ పశువునే వధించి దానిమాంసమును భుజించి శత్రునాశ మొనరించితిమని భావింతురు. ఈ రెండు తెఱంగుల సుజ్ఞమును అజ్ఞానవిలాసమే కాని యెన్నిటికిని పరమార్థము కానేరదు.

## యాగమున సోమపానము

37. వేదోక్త యాగమందలి మఱియొక అంశమునను ఇదే విధమైన విచిత్రపరిణామముచే మూలతత్త్వార్థము మఱుగుపడినందున బాహ్యక్రియాకలాపమున సోమపానము సురాపానము మొదలగునవి చేరినవి. ప్రశ్నోపనిషత్తున అగ్నిసోముడు అను పేర్లచే పురుష-ప్రకృతి అను తత్త్వములు వ్యవహరింప బడియున్నవి. అగ్నియనగా సర్వాత్మడగు బ్రహ్మయొక్క పురుషభాగము, పరాప్రకృతి, చిత్ ప్రకృతి. సోమము అనగా ఆ బ్రహ్మయొక్క ప్రకృతిభాగము, అపరా ప్రకృతి, జడప్రకృతి, దాని వికారములును. వేదోక్త ధర్మ-విధాన ప్రకారముగ, ధర్మాభ్యుదయ మనగా—బ్రహ్మచర్య నియమానుష్ఠానమును తపస్సుచే అంతరాత్మని పురుషభాగమగు చిదగ్ని యంశమును అవిర్భావము చేసికొని, అనంతరము సర్వభూతములందును ఏకరీతిగ పూర్ణప్రీతినుంచి సర్వభూతములకును హితము నాచరించుచు అంతరాత్మయందలి సోమాంశమును అవిర్భావము చేసికొనుట. ఇది పూర్వముజేసిన ఉపన్యాసమువల్ల నిర్ణయమైనది కదా. సోమ మనగా

సకలప్రాణుల ప్రకృతిమయమగు శరీరములందు ప్రాణాధారమై అమృతమయమగు రసము. సోమలతయందు స్వాదువైన రసముండునట్లు సర్వప్రాకృత రూపములందు ప్రాణాధారమగు సుఖాత్మకమగు రసము గలదు. ఈ రసమే సోమ మనునది. సర్వపదార్థములందుండు అమృతరసభూతమగు విష్ణు అంశమగు సోమరసము సామాన్యులకు గోచరము కానేరదు. బ్రహ్మనిష్ఠులకే అది విదితము కాదగినదని ఒక మహర్షి వేదమంత్రమున నిట్లు చెప్పియున్నాడు—

సోమం మన్యతే పపివాన్ యత్ సంపింషంత్యోషధిం।
సోమం యం బ్రహ్మాణో విదుః న తస్యాశ్నాతి కశ్చన॥
(ఋ. సంహితా. ౧౦ – ౮౫ – 3)

"సోమలతను పిండి దాని రసమును పానము చేసినవాడు ఆ రసమునే సోమమని భావించును. అయితే బ్రాహ్మణుల (బ్రహ్మనిష్ఠుల)కు విదితమైయుండు సోమము ఎవడును పానము చేయదగినది కాదు."

బ్రహ్మనిష్ఠులకు గోచరమైన విష్ణురూపమగు సోమరసము సోమలతారసమువలె భక్షింప దగినదికాదు. సర్వభూతములందును ప్రాణరసరూపమై సర్వభూతముల స్థితికి కారణభూతమగు విష్ణురూపమే నిజమైన సోమము. ఆ సోమరసము పానార్హముగాదనుట యుక్తమేకదా. కొన్నిస్థలములందు లభ్యమగు సోమలతయొక్క రసముచే స్వాదువగు పానీయద్రవ్యమును సిద్ధపఱచవచ్చును. దానిని త్రాగు వారికి ఉత్సాహోద్రేకమగుట కలదు. ఆ ఉత్సాహముచే సోమరసపానము చేయువారు ఆ సోమలతారసమునందు ఒక గొప్పమహిమను

కల్పించుట సహజమే. పరమార్థసోమరసమును పానము చేసిన వారు తమ అనుభవమును మంత్రరూపమున తెలిపియున్నారు—

అపామ సోమ మమృతా అభూ
మాదర్మ జ్యోతిరవిదామ దేవాన్ ।
కిమస్మాన్ కృణవదరాతిః
కిముధూర్తిరమృత మర్త్యస్య ॥ (తై. సం. 3-2-2)

"మేము సోమము త్రాగితిమి. అమృతులైతిమి. జ్యోతిస్సును కంటిమి. దేవతలను ఎఱిగితిమి. శత్రువు మాకేమి చేయగలడు. మర్త్యుడు చేయదగు హింస అమృతులగు మాకు ఏమి చేయగలదు."

భక్తిపురస్సరముగ ఈశ్వరునకు తనను సమర్పించి సర్వభూతము లందును ప్రీతిపూరితుడై వర్తించుచు స్వార్థత్యాగముచేసి పరహితా చరణమునందే ఆసక్తుడగువాడు తన అంతరాత్మయందే విష్ణురూప మగు సోమరసమును క్రోంచును. అతనికి పూర్వమంత్రోక్తమగు సిద్ధియంతయు నిజముగనే సిద్ధించును. యాగక్రియాకలాపమున సోమలతారసమును మాత్రము పానము చేసినవానికి ఇదంతయు సిద్ధించునను ఉపచారమాత్రమే కాని వాస్తవము కాదు. సోమలతా రసము ఉత్సాహకరమగుటవలన అది విష్ణురూపమగు సోమమును అమృతరసమునకు యాగక్రియాకలాపమున సూచకమాత్రము కా వచ్చును. పరమార్థయాగము చేసినవానియందు విష్ణువంశము ఆవి ర్భవించి ఆనందప్రదమగును. అట్టివానికి ఎట్టిభయము ఉండనేరదు. ఈ అంశమునకు కేవల సూచకమయినదే యాగక్రియాకలాపమున సోమలతారసమును పానము చేసినవానికి గలుగు ఉత్సాహము. ఈ రీతిన సోమపానమునకు యాగమున అస్పదము గలిగె. ఇటులనే

క్రమక్రమముగ సురాపానము మొదలగు మాదకద్రవ్యసేవనకును యాగమున అవకాశము గలిగె.

## ఋత్విక్కులకు మధుపర్కము

38. ఆదియందు మాంసభోజనమునకును సోమపానమునకును యాగమున సంబంధముండలేదు. ఇటీవలనే అవి యాగమున చేరినవి. ఇప్పటి యాగవిధానమునగూడ దీక్షావిసర్జనమయిన వెనుకనే పశుహోమమును సోమపానమును నడవదగినవి. దీక్షావిసర్జనమనగ అన్నపానాది నియమవిశేషమును వదలుట. మాంసభక్షణమును సోమపానమును దీక్షావ్రతానంతరమున యజమానుడు ఋత్విక్కులకు ఇవ్వదగు మధుపర్కమను విందుభోజనమునకు జేరినవి. దీక్షాకాలమున ఆహారనియమమునందుండిన యజమానుడును ఋత్విక్కులును అట్టి విందుభోజనమును చాల అపేక్షించుచుందురుగదా. కాబట్టి ఇటీవల రానురాను జనులకు వ్రతమున దృష్టితప్పిపోయి మాంసభక్షణమునకు పూర్వాంగమగు పశుయాగమును, సోమపానమునకు పూర్వాంగమగు సోమరససాధనమును, యాగమున ముఖ్యాంశములుగ పరిణమించె. వాస్తవముగ ఆహారవిహారనియమపూర్వకమగు దీక్షయే—భగవత్కైంకర్యార్థమై చేయు ఆత్మసమర్పణమే—యాగమున పరమార్థభాగము.

## క్షుద్రదేవతాతృప్త్యర్థమగు యాగము

39. పశుయాగమునకు మూలము వేఱొకటి కలదు. త్రేతాయుగాంతమున లోభమును విషయభోగేచ్ఛయు జనులందు హెచ్చి

ధర్మనిష్ఠ లుప్తమైనదని ఇతిహాసపురాణములు చెప్పుచున్నవి. అపుడు రక్తమాంసాదులందు ఆసగల కొందరు దేవతలు మనుష్యులలో నవతరించి మంత్రసహితమగు పశుయాగమును ప్రచారపఱిచిరట. మహర్షులు అది అధర్మమని యెంతచెప్పినను మాంసభోజనాసక్తులగు యాజకులును యాజ్యులగు దేవతలును వినరైరి. యుగధర్మము కావున దాని నిలుప మహర్షులకు సాధ్యము కాకపోయె. అట్టి పశుయాగముచే తృప్తులయిన దేవతలు అర్చకులకు కొన్ని ఐహికభోగైశ్వర్యముల నొసంగి ముందుబోవ ప్రేరణచేయుచుండిరి. ఇట్లు క్షుద్రదేవతల ప్రేరణచే వైదికయాగసంబంధమున మాంసభక్షణ సురాపానములుగాక ఇక నతిహేయమగు అవాచ్యములగు కార్యములు ప్రారంభమై ఇపుడును కొన్నిచోట్ల నడచుచున్నవి. ఇట్లు పశుయాగమునకు మనుష్యుని అజ్ఞానమును తన్మూలకమగు విషయభోగేచ్ఛయే కారణములు.

---

## VIII. వివాహధర్మవిధానము

### వేదోక్తవివాహధర్మము

40. మూలభూతమగు వివాహధర్మమేది, అందునుండి ఇప్పటి వివాహపద్ధతియు అందలి స్త్రీలయంతస్తును ఎట్లు పరిణమించినవి అను విషయమును ఇపుడు చర్చించవలసియున్నది. వేదోక్తవిధాన ప్రకారము—వివాహమనగా ధర్మాచరణార్థమై స్త్రీపురుషులుగా

నుండు ధర్మాసక్తులగు ఇద్దరు జీవుల సంయోగము. ఆయిద్దరు భిన్న గోత్రులుగ నుండదగునని విధి కలదు. గోత్రమనగా ఋషిమూలమైన ధర్మానుష్ఠాన పరంపర. మూలభూతులగు సప్తఋషుల బట్టి గోత్రములలో ఏడు భేదములు గలవు. వారి వారి స్వభావభేదముల బట్టియు వారి వారి పూర్వసంస్కారముల బట్టియు ప్రతిమనిషియు ఈ సప్తగోత్రములలో నొకదానికి జేరియుండును. వారి వారి ధర్మానుష్ఠానమార్గములు వేఱు వేఱుగ నుండును. అట్టి భిన్నగోత్రులగు స్త్రీపురుషు లిద్దరు యావజ్జీవము పూర్ణప్రీతితోను సమరసభావముతోను దాంపత్యభావముచే ఏకీభవించి వర్తించుటవలన వారిద్దరకును పరస్పరము ధర్మాభ్యుదయము గొగలదనుటలో నేమి సంశయము. ఒకరియందుండు విలక్షణశక్తి మఱియొకరికి ప్రసరించును గదా. చిరకాలము జరుగు ఇట్టి పరస్పర విలక్షణశక్తిప్రసారమువలన పర్యావసానమున సర్వధర్మశక్తిమంతుడగు ప్రజాపతిబ్రహ్మతోటి యేకీభావ సాక్షాత్కార ముదయించును. ఇట్టి సాక్షాత్కారమే బ్రహ్మచర్య-గృహస్థాశ్రమముల ముఖ్యోద్దేశము. కావుననే ఆ రెంటిని ప్రాజాపత్యాశ్రమములని శాస్త్రమున వ్యవహరించుట గలదు.

## వివాహమూలధర్మము మార్పడుట

41. వేదోక్తవిధానమున, స్త్రీపురుషులు వివాహమాడునపుడు సర్వవ్యవహారములందును సమానులుగ అన్యోన్యసహకారులై వర్తింపదగినవారుగ నుందురు. ఇట్లే యావజ్జీవము వర్తింప దగినవారు. కాలక్రమమున వివాహవ్యవహారమందు ధర్మదృష్టి లోపించగనే వేదోక్తదాంపత్యధర్మము మారుపడినది. పరమార్థ ధర్మదృష్టి తప్పి

నపుడు కేవల లౌకిక ప్రయోజనములును కేవల కామసంతృప్తియును పరమ పురుషార్థము లయినవి. అర్థార్జనకును కామసుఖానుభవము నకును కావలసిన పరికరముల సాధించుటయే ముఖ్యవ్యాపారమాయెను. కేవల శారీరసుఖసాధనమునకే వివాహపద్ధతులును స్త్రీపురుషుల పరస్పర సంబంధములును ఏర్పడినవి. దేహబలము తక్కువైనందువలన స్త్రీని పురుషుడు తనకు లోబరచుకొని సర్వాంశములందును స్వకార్యసాధనమునకే ఉపయోగించుకొనును. ఇప్పటి భార్య వట్టి పనికత్తెవలె ఇంటిపనుల జేయుచు మగని కామసుఖమునకును వినోదానందములకును సాధనముగ నుండవలసి యున్నది. ఆమె బాల్యమందలి శిక్షణయంతయు ఇట్టి యుద్యోగమునకే తగియున్నది. స్వాతంత్ర్యాధికారమున కావశ్యకముగు లౌకిక వైదిక శాస్త్రజ్ఞానమందు పురుషునకు మాత్రమే యధికారమను భావముచే అట్టి ఉత్కృష్టజ్ఞానసంస్కారములు స్త్రీలకు నిషిద్ధములాయెను. వివాహవిషయమున స్త్రీలకు అనేక నిర్బంధములు కల్పింపబడెను. పురుషులు తమకు మాత్రము ఆ అంశములన్నిటను నిరంకుశ స్వాతంత్ర్య ముంచుకొని యున్నారు. అదెట్లన—స్త్రీలకు వివాహము ఆవశ్యకము. వారు విద్యాభ్యాసము చేయదగిన వయస్సున దానికిబదులుగ వారికి వివాహముచేయుట ఆవశ్యకమై యున్నది. ఋతుకాలవయస్సునకు పూర్వమే, వివేకజ్ఞానము ఉదయించుటకు మునుపే, స్త్రీలకు వివాహము కావలెనని విహితమైనది. లౌకిక వైదిక విషయములందు భార్య యావజ్జీవము భర్తకు శిష్యస్థానమున నుండదగినదను భావమె ఈ విధియొక్క అభిప్రాయము. భర్త జీవించియుండినను గతించినను స్త్రీలకు పునర్వివాహము కూడదు. పురుషునకు ఇట్టి నిర్బంధ

ములు లేవు. అతడు వివాహము చేసికొనవచ్చును, అథవా యావజ్జీవము వివాహములేకయు నుండవచ్చును. అతనికి వివాహవిషయమైన వయోనిర్బంధము లేదు. ఎంతమందినైనను వివాహము చేసికొనవచ్చును. ఏకకాలమునగాని కాలక్రమమునగాని అతనికి అనేకభార్య లుండవచ్చును. ఇట్లు పురుషులు స్వబుద్ధికల్పితములగు విధానములచే స్త్రీలను దేహమునను బుద్ధియందును అబలలుగ జేసి ఆ అబలత్వమును కారణము బట్టియే సర్వవ్యవహారములందును స్త్రీలు పురుషులకు తక్కువగ నుండదగినదని వాదించుచున్నారు.

ఆంధ్ర భాషానిలయము

---

## IX. వర్ణాశ్రమధర్మము

### వర్ణమొకటె

42. ఇకను, వర్ణవిభాగమును ఇప్పటి జాతిభేదపద్ధతి ఎటుల ఏర్పడినదను అంశమును విచారింతము. 'వృ' అను ధాతువునుండి పుట్టినది 'వర్ణ' శబ్దము. వర్ణమనగా వరించుట; బ్రహ్మసఖ్యమును అనగా ఈశ్వరానుకూల్యమును వరించుట, అనునది పూర్వమే స్పష్టమైనదికదా. ఇట్లు బ్రహ్మనిష్ఠులైనవారందరు ఒక తెగకు జేరినవారే. వారందరును బ్రాహ్మణులే, వర్ణమువారే. కావుననే ఆదియందు అందరు బ్రాహ్మణులే యని మనశాస్త్రము చెప్పుచున్నది. వేదమూలముగ ధర్మజ్ఞానముబొందిన ఆర్యులందరు బ్రహ్మనిష్ఠులే. అట్టి ఆర్యులు మొదలు అందరు బ్రాహ్మణులుగనే ధర్మమున ప్రవర్తించిరి. ఇప్పుడు

సైతము ఆర్యులలో వర్ణవిషయమున పరస్పర భేదములేదనే భృగు మహర్షి సెలవిచ్చిరి. (మహాభారతము, శాంతిపర్వము, 188 అధ్యాయము). ఏలయనగా, అంతరమున బ్రహ్మసఖ్యమును వరించుటయే కదా వర్ణశబ్దార్థము. అట్లు వరించువాడే వర్ణమువాడగును. అంతరమునను బ్రహ్మనిష్ఠనుండువాడు శౌచాచారపరాయణుడై స్వార్థత్యాగియై పరులక్షేమించుచుండును కాబట్టి వాని స్థూలదేహము కూడ దానికి తగునట్లు తేజోవంతమగును. వాని చర్మవర్ణమెట్లుండినను ముఖమున బ్రహ్మవర్చస్సు వికాసమొందును. దేశపు శీతోష్ణస్థితుల బట్టియు లౌకికవృత్తిసంబంధమగు సంనివేశముల బట్టియు చర్మవర్ణము తెల్లగను, ఎఱ్ఱగను, పసుపుగను, నల్లగను ఉండవచ్చును గాని, బ్రహ్మనిష్ఠులందరి ముఖమునను బ్రహ్మవర్చస్సేమో తప్పక బ్రహ్మనిష్ఠుడగువానికి గోచరము కాగలదు. బ్రహ్మనిష్ఠులగువారందరు ఏకవర్ణమునకు జేరినవారనునది ఇవ్విధముగ స్పష్టము కాగలదు. బ్రహ్మనిష్ఠలేక కేవల విషయాసక్తులగువారికేమో బ్రహ్మవర్చస్సు గోచరము కానేరదు. వారియందును బ్రహ్మవర్చస్సనునది ఉండనేరదు. అట్టివారికి కేవల చర్మవర్ణమే గోచరమగును కాబట్టి వారు ఏకరూపమగు బ్రహ్మవర్చస్సను వర్ణమును కనజాలరు. అట్టి జనులు నానా వర్ణములుగను నానా జాతులుగను విభక్తులైయుందురు.

## చతుర్వర్ణభాగము

43. చాతుర్వర్ణ్యవిభాగమునకు మూలము ఆత్మస్వభావము కాదు. మనుష్యదేహమందలి సహజధర్మములగు బాహ్యప్రవృత్తివాసనా విశేషములే దానికి మూలము. ఆర్యులలో కొందరు వంశపరంపరగా

అధ్యాపక యాజకవృత్తులలో నుండుటబట్టి ఆవృత్తులకు దగిన యోగ్యతగలవారై యుందురు. మఱికొందరు రాజ్యపరిపాలనాది వ్యాపారములకును, మఱికొందరు వాణిజ్యకృష్యాదులకును తగియుందురు. మరికొందరియందు కేవల దేహకష్టమునకును శిల్పవ్యాపారమునకును తగిన యోగ్యత యుండును. ఆర్యచరిత్రమున నొకకాలమున దేశ యోగక్షేమార్థమై, ఈ నాలుగు తెగలవారును వారివారి వంశపరంపరాగతవృత్తులందు ఏదేకనిష్ఠతో నుండవలసినది ఆవశ్యకమాయెను. వారి వారి యోగ్యతావిశేషములబట్టి అప్పటి జనులు నాలుగు తెగలుగ విభజింపబడిరి. ఈ విభాగమునకును ధర్మనిష్ఠకును సాక్షాత్సంబంధము లేదు. ధర్మనిష్ఠకు గావలసిన అంశమేమనగా—ప్రతి యొకరును తనయాశక్తిని తాను సంపాదించిన సామర్థ్యమంతను ఎట్టిదైనను భగవత్కైంకర్యబుద్ధితో లోకహితార్థముగ సకలప్రాణివర్గము శ్రేయస్సునుద్దేశించి వినియోగించుటయే. ఇదే ప్రతియొకరి వర్ణధర్మము. శ్రీకృష్ణభగవంతుడు ఉపదేశించినరీతిన (భ. గీ. 18 అ 42-46 శ్లో.) మనుజుడు తన స్వభావసిద్ధమైన సామర్థ్యమును ఎట్టిదైనను సమ్యగముగ వినియోగించి భగవత్కైంకర్యము చేయుటచే పూర్ణసిద్ధుడగును. భగవత్కైంకర్యమున జేయు కర్మవలని సిద్ధివిషయమై మనుజులలో పరస్పర తారతమ్యము లేదనియే శ్రీకృష్ణభగవంతుని యభిప్రాయము.

## వర్ణాశ్రమధర్మ విభాగము

44. వర్ణభేదములు, ఆశ్రమభేదములు, వీనిగుఱించిన వర్ణాశ్రమ ధర్మవిభాగమును వ్యవస్థ పురుషకృతము. సర్వసమమైన వేదవిహిత

మగు ధర్మవిధానమును ఆధారము చేసికొని పూర్వము ఒకా నొక కాలమునందలి జనులస్వభావస్థితిగతివిశేషములకు తగునట్లు అప్పటి శిష్టాచార్యులుచేసిన ఆచారవ్యవస్థయే వర్ణాశ్రమధర్మము అనునది. సత్యము, వేదాధ్యయనము, కర్మ, దమము, తపస్సు, ఇవి ధర్మానుష్ఠానమునకు ముఖ్యసహకారిగుణములని కేన-ఉపనిషత్తు ఉపదేశించుచున్నది. ఈ గుణములను ఏకకాలమందే అభ్యసించి సంపాదించవచ్చును; అథవా ఒకదానివెంట నొకదాని నభ్యసించ వచ్చును. రెండవపక్షము నవలంబించి ఆర్యధర్మప్రవర్తకులు మాన వుని ఆయుష్కాలమును నాలుగు భాగములుగ భాగించి ఒక్కొక భాగమునందు ఒక్కొక గుణమును ప్రధానముగ అభ్యసించదగునని వ్యవస్థచేసిరి. అదెట్లనగ—ప్రథమభాగమున బ్రహ్మచర్యధర్మ మనుష్ఠించుచు వేదాధ్యయనము చేసి వేదోక్తధర్మము నరయదగును. రెండవభాగమున గృహస్థధర్మము నాచరించి భగవత్కైంకర్యమున సర్వప్రాణివర్గమును పోషించుచు లోకహితమొనర్చును. మూడవ భాగమున కేవలలౌకికసంబంధమంతను వదలి ఇంద్రియనిగ్రహ రూపమగు దమము నభ్యసించును. నాల్గవభాగమున ధ్యానాభ్యా సమే ప్రధానధర్మముగ జేసికొని చిత్తైకాగ్రతరూపమగు పరమ తపస్సను గుణమును సంపాదించదగును. సత్యము మొదలగు సా మాన్యమగు ఆత్మగుణములను సర్వాశ్రమములందును అభ్యసిం పదగినవి. పూర్వము చెప్పిన నాలుగు గుణములను సాధించుటకై ధర్మనిష్ఠుని జీవితకాలమును నాలుగు ఆశ్రమములుగ విభజించి ధర్మవ్యవస్థాపనము చేయుటకు ఇదియే మూలము. అట్టి ఆశ్రమ ధర్మములను ప్రత్యేకముగ మన్వాదులు ధర్మశాస్త్రమునందు వివ

రించియున్నారు. వర్ణధర్మమనునది గృహస్థాశ్రమమున నొక భాగమై దానియందు వేదోక్తధర్మానుసారముగ ఆచరించదగిన లోకాచార వ్యవహారము. లోకవ్యవహారమందు ఆత్మసమత్వభావనను దృఢపరచు కొనుటయే ఈ ఆశ్రమమునందలి ముఖ్యోద్దేశము. ఏవృత్తివిశేషములో నొకరికి సహజముగ ప్రవృత్తి గలిగి లోకవ్యవహారమున నైపుణ్యము చూపగలరో దాని ననుసరించి వర్ణవిశేషము వ్యవస్థచేయదగును. ప్రతివారును తమ వర్ణధర్మమును తామే వ్యవస్థచేసికొనదగును. అనగా ప్రతివారును తమ వంశపారంపర్యము బట్టియు విద్యాభ్యాసమున ననుసరించియు ఏ వృత్తికి తాము అర్హులగుదురో దానినే అవలంబించదగును. ధర్మనిష్ఠవిషయమున ఒక వృత్తికంటె మఱియొక వృత్తి శ్రేష్ఠమనదగదు; అన్నివృత్తులు సమానములే. ధర్మనిష్ఠకు ఆవశ్యకమేమనగా—మనము అవలంబించు వృత్తి మన నిజస్వభావమునకు దగియుండవలసినదియు, ఆవృత్తిలోజేయుపనియంతయు భగవత్కైంకర్యరూపముగను సర్వజనహితకరముగను నుండవలసినదియు. ఇట్టి వర్ణభేదములను గృహస్థాశ్రమమునగాక ఇతరాశ్రమములలో నవకాశము లేదు. వానప్రస్థసన్న్యాసాశ్రమధర్మములు అన్నివర్ణముల వారికి సమానములే. బ్రహ్మచర్యాశ్రమమునగూడ ధర్మనిష్ఠలో భేదము కనుపట్టనేరదు.

రాబోవు గృహస్థాశ్రమమున నవలంబింపదగు వృత్తికొఱకు చేయదగిన సాధనాభ్యాసమున మాత్రము భేదముండును. ఆ వృత్తి వారి వారి స్వభావసిద్ధములగు గుణకర్మములబట్టి నిర్ణయముగాదగును. ఆదియందు అగ్న్యుపజీవనవిషయమున అంగకలాపము భిన్నముగనుండెను కావున [illegible]మైన సాధనాభ్యాసమునగూడ అంగకలాపము భిన్నమైవ

గనే యుండెను. కాబట్టి ప్రతియొకరును తగినవయస్సు వచ్చినపుడు తమకు తామె తమ స్వభావానుసారముగ స్వవృత్తిని నిర్ణయించుకొనిరి. తరువాత క్రమముగ ఒక్కొక్క వృత్తియందును అంగకలాపము హెచ్చెను. తదనుసారముగ సాధనాభ్యాసమునకూడ అంగకలాపము హెచ్చెను. ఒక్కొక్క వృత్తివారును సాధనాభ్యాసమునకై దీర్ఘకాలము అత్యంతపరిశ్రమము చేయవలసినదాయెను. ఏతదర్థమై సాధనాభ్యాసమును బాల్యముననే ప్రారంభించుట ఆవశ్యకమైనది. అట్టి వయస్సున స్వభావజన్యగుణకర్మవిశేషములు వెల్లడికానేరవు కావున వంశపరంపరనుబట్టి స్వాభావికగుణకర్మవిశేషములను తదనుసారమైన వృత్తివిశేషములను ఇతరులు నిర్ణయింపవలసినదాయెను. ఒక్కొకరి స్వభావసిద్ధమగు వృత్తివిశేషమును వంశపరంపరవల్లనే ఈ విధముగ నిర్ణయించుట సుకరమని యెంచిరి. ఇదియే చతుర్వర్ణవిభాగసంప్రదాయమునకు మూలకారణము.

## వర్ణములలో పరస్పర తారతమ్యము

45. ఈ వర్ణవిభాగమే కాక జాతిపద్ధతిలో పరస్పర తారతమ్యభావమును అన్యోన్యసంబంధరాహిత్యమును కనుపట్టును. జాతులలో ఒకరికంటె నొకరు హెచ్చుతక్కువ అను భావమునకు మూలము పరమార్థధర్మనిష్ఠ కాదు. మఱియేమనగా, వారు వారు అవలంబించియుండు వృత్తులప్రయోజనమును లోకులెట్లు గ్రహించుచుందురో దానిబట్టి హెచ్చుతక్కువభాగము కలిగియున్నది. స్వప్రయోజనమును స్వోత్కర్షణను అపేక్షించి ప్రవర్తించుచు వానిని సాధించుటచేతనే కృతార్థులైతిమని యెంచునవుడు, బుద్ధిబలముగల

వారే పైకెక్కుదురు. కావున వృత్తులలోని బుద్ధిబలతారతమ్య ప్రకారమే జాతులలోను తారతమ్య మేర్పడును. బ్రాహ్మణాదివర్ణములలో పరస్పరతారతమ్య మిట్టిదే. జాత్యభిమానము హెచ్చుగనుండు జనులలో, ఒక్కొక్క జాతివారును తమ తమ జాతికి ఉత్కృష్టతను సంపాదించి రక్షించుటకై సర్వప్రయత్నము చేయుట సహజముగును. స్వాభావికగుణకర్మలను విశేషముగ అభివృద్ధిచేసి తత్ఫలమును తామే అనుభవించుటకై ఒక్కొక జాతి వారును తమతమజాతిలోనే వివాహము మొదలగు సంబంధములు చేసి కొని ఇతరజాతులవారితో జేరక ప్రత్యేకము ఒక్కొకసంఘముగ జేరి వర్తింతురు. ఈ రీతిన హిందువులలో నానావృత్తులవారు ప్రత్యేకముగ నానాజాతులుగ విభాగమయి యున్నారు. ఈ ప్రత్యేకభావము మితి మీరి యున్నది. జనుల పురోభివృద్ధికి భంగము కలిగియున్నది. ఒట్టున జనులలో దేహబలమును మనోబలమును హీనస్థితికి వచ్చి యున్నవి. పూర్వోత్తరచరిత్రమును విమర్శించినచో, ఆర్యులు ఏక వర్ణముగనుండి బాహ్యవృత్తిలో విశేషకలాపము పెట్టుకొనక తత్త్వ పరిశీలనాసక్తులై యుండునపుడు వారు అతి వీర్యవంతులుగనుండిరను తత్త్వార్థము తేటపడుచున్నది.

## ధర్మప్రచారము

46. వేదోక్తమూలధర్మము లెవ్వియనునదియు వానినుండి ఇప్పటి హిందూజనుల ఆచారవ్యవహారపద్ధతు లెట్లు పరిణమించిన వనునదియు సంగ్రహముగ వివరింపబడె. ఇందువలన ఇప్పటి ఆచారవ్యవహారముల ను వాస్తవముగ పురోభివృద్ధికరములగునటుల మార్చి సంస్కరించు

విధమేదియనునది గోచరముకాగలదు. ఇప్పటి పద్ధతులలోని అశుభావహములగు అంశములన్నిటికిని లోభమును భోగపరత్వమును విషయాసక్తియు కారణములనునది వ్యక్తమాయె గదా. ఈ కారణముల నుండియే పరస్పర కలహములుత్పన్నమై ఐకమత్యము చెడుట. ధర్మనిష్ఠను అభివృద్ధిచేయుటచే సకల సాంఘికదోషములు నివర్తించిపోవును. బ్రహ్మవిద్యాప్రచారముచేసి ధర్మనిష్ఠను అభివృద్ధిచేయుటకై పాటుపడుచున్న దివ్యజ్ఞానసమాజము (Theosophical Society) సరియైనకాలముననే యేర్పడెను. ఆ సమాజముయొక్క ఉద్దేశము వేగముగ ముందు జరుగుగాక యని ప్రార్థించుచు మనము ఆ సమాజముతో పాటుపడి దానియుద్దేశమును సాంతముగ నెరవేర్చుటకు యత్నింతము.

ఓమ్ తత్ సత్

# వేదోక్త సేవామార్గము

## సేవయే యాగముయొక్క ముఖ్యాంశము

1. నేను వేదోక్త వివాహధర్మమును గుఱించి విచారము చేయుచుండగ ఆ వివాహధర్మమునకు సంబంధపడిన సోమయాగమను వేదోక్తయాగముయొక్క స్వరూపమునుగుఱించి విచారము చేయవలసివచ్చెను. సోమయాగమునకును వివాహధర్మమునకును అతిసంనిహితమైన సంబంధము కలదు. వివాహితులైనవారు నడువదగు రీతియే సోమయాగముని పర్యవసానమగును. సోమయాగముయొక్క ముఖ్యాంశమేమనగా భగవంతునిసేవ. అనగా, భగవంతునివలెనే స్వార్థపరతను వదలి సర్వభూతహితమునే వలచి ఆభగవంతుని సంకల్పానుసారముగ సర్వభూతముల అభ్యుదయమునందే దృష్టియుంచి తదర్థముగనే యావచ్ఛక్తిని వినియోగించుట. అయినను ఇప్పటి సోమయాగవిధానమును చూచినయెడల ఇట్టి అర్థమున్నటుల తోచదు. ఇక్కాలమున శ్రుత్యుక్తముగ బ్రాహ్మణులు ఆచరించు సోమయాగము కేవల ద్రవ్యమంత్రక్రియాత్మకముగ నుండును. యాగము చేయువారికి ఆ క్రియాకలాపమునందు దృష్టియుండునే కాని మూలభూతమగు సర్వభూతహితకరమగు ఈశ్వరానుకూలవర్తనమను అంశమున దృష్టియుండునట్లు కనుపట్టదు. సోమయాగముయొక్క ముఖ్యాంశమును తత్సూచకమగు క్రియయు ఎక్కడనో

అడుగునపడియుండును. యాగముచేయువారలలో అనేకమందికి ఆ అంశమే తెలియదు. స్వార్థత్యాగపురస్సరమైన సర్వభూతహిత చింత యనునది వారిలోనున్నదా యనునది సంశయాస్పదముగనున్నది. మూలభూతమైన సోమయాగమునందు ఇప్పటియంత క్రియాకలాపముండలేదు. అప్పుడప్పుడు వారువారు తమతమ దృష్ట్యనుసారముగ ఏమేమో యుద్దేశించి అనేకాంశములను జేర్చియుండుటవలన సోమయాగమను యాగవిధానము దాని ముఖ్యాంశమగు సర్వభూతహితాచరణమునకు విరుద్ధముగనే పరిణమించియున్నది. ఆయాగమున అనుష్ఠింపబడు అనేక క్రియాంశములకు సమర్పకమైన అర్థమే తోచనేరదు. ప్రాణిహింస, సురాపానము మొదలైన హేయాచారములు అతి ధారాళముగ చేరియున్నవి. ఇవియే ఇపుడు ముఖ్యాంశములుగ పరిణమించి యున్నవి. ఇట్టి యాగవిధానమందు మూలయాగభూతమగు సేవామార్గముయొక్క స్వరూపమును ఉద్దేశమును కనిపెట్టుట అతికష్టముగనున్నది. ఆ మూలధర్మము అడుగున పడి ఎక్కడనో చేరికొనియున్నది; బాగుగ త్రవ్వి వెదుకవలసియున్నది. ఈ వేదోక్తమైన మూలధర్మము మనకండ్లకు అగపడకనే పోయియుండవచ్చును. దానిం గననివారు మనలో అనేకులు పశుహింసారూపమగు యాగమే వేదవిహితమని యెంచి అశ్రద్ధవలన వేదమునే విదలియున్నారు. కాని ఇపుడిపుడు బ్రహ్మవిద్యాసమాజము (Theosophical Society) వారు వేదోక్తధర్మవిషయమునను పురాణోక్త ప్రపంచసృష్టిస్థితిలయప్రకారవిషయమునను యోగమార్గవిషయమునను స్వానుభవముబట్టియు సద్గురూపదేశముబట్టియు సమర్పకముగ బోధించుటను చూచి వేదోక్తయాగవిధానమెట్టిది యని విచారించను

ప్రవృత్తిగలిగెను. న్యాయపురస్సరముగ విచారము చేయగ, ఇప్పటి క్రియాకలాపములకన్నిటికి మూలభూతమగు, శ్రుతి-స్మృతి-పురాణ-ఇతిహాసములు ప్రతిపాదించు యాగవిధానమెట్టిదని నిర్ణయింప శక్యమగును. అట్లు నిర్ణయించిన వేదోక్తసేవామార్గమును ఇచ్చట సంగ్రహముగ సూచించెదను.

## బ్రాహ్మణుని ఋణత్రయము

౨. సేవామార్గమును గురించి కర్మకాండలో వేదము ఎచ్చటను సాక్షాత్తుగ చెప్పలేదు. ఒక్కచోటమాత్రము ప్రాసంగికముగ చెప్పియున్నది. ఆ ప్రసక్తికూడ సోమయాగమునకు సంబంధపడిన పశుయాగమును విధించునపుడు కనబడుచున్నది. యాగమునకుగాను చంపబడిన పశువుయొక్క హృదయము, జిహ్వ, వక్షస్సు, ఈ ప్రదేశములనుండి మాంసఖండములను కత్తిరించి దేవతలనుద్దేశించి హోమము చేయదగినదని విధించుసందర్భమున శ్రుతి యిట్లు చెప్పియున్నది—

> జాయమానో వై బ్రాహ్మణః త్రిభిః ఋణవా జాయతే బ్రహ్మచర్యేణ ఋషిభ్యో యజ్ఞేన దేవేభ్యః ప్రజయా పితృభ్యః। ఏష వా అనృణో యః పుత్రీ యజ్వా బ్రహ్మచారివాసీ। తదవదానైరేవావదయతే। తదవదానానామవదానత్వం ॥
>
> (తైత్తిరీయసంహిత, 6—3—10)

బ్రాహ్మణుడుగ జనించువాడు మూడు ఋణములతో గూడియుండును. ఋషులకు బ్రహ్మచర్యమను ఋణమును, దేవతలకు

యజ్ఞమను ఋణమును, పితృులకు సంతానమను ఋణమును ఇవ్వ దగినవాడు. ఎవడు పుత్రవంతుడో, యాగముచేయువాడో, బ్రహ్మ చారిగ నివసించి బ్రహ్మచారులను తనదగ్గిర జేర్చుకొనునో, అతడే ఋణవిముక్తుడు. మాంసఖండములను ఖండించుటచే ఋణమునే ఖండించును. ఇట్లు ఋణమును ఖండించుటవలననే మాంసఖండ ములను అవదాన (ఖండ) ములని చెప్పుట.

ప్రకృతమున పశుయాగవిచారాంశమును వదలి వాక్యార్థవిచా రము చేయుదము. ఈ వాక్యముయొక్క పూర్వభాగమువల్ల మనకు దెలియవచ్చు అంశ మేమనగ—బ్రాహ్మణుడైనవానికి బ్రాహ్మ ణత్వము ఋషి-దేవ-పితృుల అనుగ్రహమువలన సిద్ధించును కాబట్టి అతడు ఆ ఋష్యాదులకు ఋణిగనుండును; ఈ మూడుగురి ఋణ ములను బ్రహ్మచర్య-యజ్ఞ-ప్రజ (సత్సంతానము) లచే దీర్చదగినది; అని.

### బ్రాహ్మణ్యమున మూడంశలు కలవు

8. బ్రాహ్మణుడైన వానికి మూడు ఋణములు సంభవించువిధ మును ఇపుడు విచారముచేసి తెలిసికొందము. బ్రాహ్మణత్వము సిద్ధించుటకు మూడు అంశములు చేరవలెనని మనుస్మృతియందు చెప్పబడియున్నది—

మాతురగ్రేధిజననం ద్వితీయం మౌంజిబంధనే।
తృతీయం యజ్ఞదీక్షాయాం ద్విజస్య శ్రుతిశాసనాత్ ॥

"శ్రుతివిధిప్రకారముగ ద్విజునకు మూడు జన్మములు కలవు. మొద టిది మాతృగర్భమునుండి కలిగినది, రెండవది ఉపనయనమున గలిగి నది, మూడవది యజ్ఞదీక్షయందు సిద్ధించునది."

ఇక్కడ బ్రాహ్మణత్వసిద్ధికి గావలసినవిగ సూచింపబడిన మూడు అంశము లెవ్వియనిన—

(1) సద్వంశమునకు జేరిన తల్లిదండ్రులనుండి జన్మమును బొంది బాల్యమున వారిచే జక్కని రీతిన శిక్షణమును బొందుట.

(2) గురుకులవాసము చేసి బ్రహ్మచర్యవ్రతము నాచరించి ధర్మశాస్త్రమును ఆత్మవిద్యను నేర్చుట.

(3) యాగదీక్ష, అనగా ఈశ్వరునియందే భక్తినుంచి ఈశ్వరునకును ఈశ్వరాజ్ఞానుసారముగ లోకపాలనజేయువారికిని అనుకూలముగ యావచ్ఛక్తి వర్తించుటకు దృఢసంకల్పము చేసికొని యుండుట.

లోకపాలనము జేయుచు మానవకోటి పురోవృద్ధియందు బద్ధకంకణులైన పితృ-ఋషి-దేవగణముల అనుగ్రహమువలననే ఈ మూడు అంశములు బ్రాహ్మణునకు సిద్ధించియుండుటబట్టి అతడు ఆలోకపాలురకు ఋణియగుననునది యుక్తమేకదా.

## పితృఋణము

4. మరీచి అత్రి మొదలగు మహామహిమగల ప్రజాపతులను వారే పితృగణములకు అధ్యక్షులు. వారి యనుగ్రహమువలననే బ్రాహ్మణునకు సద్వంశమున జన్మప్రాప్తి కలిగియున్నది. మానవకోటియందు పరిశుద్ధవంశమున జనించి శుద్ధశరీరసంపత్తుగలిగి ఉత్కృష్టధర్మమాచరించి అభ్యుదయనిశ్శ్రేయస్సులను పొందతగిన సందర్భములను జీవునకు కల్పించుట లోకపాలనకార్యమున పితృలకర్తవ్యమై యున్నది. ఇట్టికార్యమును వారు సాధారణముగ మానవులమూల

కనుకనె నడుపుదురు. కాని ఒక్కొకచో ఒక్కొక కాలవిశేషమున మానవులు అతి క్షీణదశకు వచ్చియుందురు. వారి వంశములందు మంచిజీవులు జనించి పురోవృద్ధిని పొందవలెననిన తగిన తల్లిదండ్రులు చిక్కకపోవచ్చును. అట్టి సమయమున పితృగణమునకు జేరిన మహర్షులే మనుజులై పుట్టి తగిన శరీరసంపత్తును కల్పించి యివ్వవలసియుండును. ఈ విధముగ అప్పుడప్పుడు మహర్షులు మనుజులై పుట్టి లోకమున సద్వంశములు నిర్మాణములు గావించునటుల చూచికొనుటవలననే జీవులకు సద్వంశమున బుట్టి బ్రాహ్మణత్వమును బొందుట సాధ్యమైయున్నది. ఇట్లు సద్వంశముల బుట్టి శుద్ధశరీరసంపత్తును బొంది బాల్యమున యోగ్యులగు మాతాపితృలచే సుశిక్షితుడగుట పితృగణముల అనుగ్రహములననే కదా? ఇదియే పితృఋణము.

## ఋషిఋణము

5. ఋషుల అనుగ్రహమువలననే ఆచార్యకులమున బ్రహ్మచర్యవ్రతానుష్ఠానమును బ్రహ్మవిద్యాధ్యయనమును బ్రాహ్మణునకు సిద్ధించుట బట్టి బ్రాహ్మణుడు ఋషులకు ఋణియగును. మానవులలో బ్రహ్మవిద్యాపరత్వము సురక్షితముగ నుండునట్లు చూచికొనుటకు ఋషులను భగవంతుడు నియమించియున్నాడు. అప్పుడప్పుడు భూలోకమున జనించి ఆయా మతములను అక్కడక్కడ స్థాపించి ధర్మమార్గమునూ అధ్యాత్మవిద్యనూ ప్రచారము జేయుట గాక ఋషులు తమ ఉనికిపట్టైన ఊర్ధ్వలోకమున వసించుచు వారి వారి అధికారానుసారముగ జనుల బుద్ధులను ప్రేరణచేసి ధర్మప్రవణులగు

నటుల చేయుచుందురు. ఈ కారణముంబట్టి అక్కడక్కడి జనులు ధర్మమార్గముప్రక్కఁ దిరిగి అధ్యాత్మ విద్యాపరులగుదురు. ధర్మశీలుండగు ఆత్మజిజ్ఞాసువు యోగ్యుడగు గురువు సమీపమున జేరి కొన్నియేండ్లపర్యంతము గురువశుడై అతడు చెప్పునట్లు బ్రహ్మచర్యమాచరించి పురోవృద్ధికి గావలసిన విద్యనూ ధర్మమునూ తెలిసికొనును. ఉపనయనసంస్కారవిధానోక్తములగు మంత్రములవలన బ్రహ్మచర్యానుష్ఠానక్రమమును గురూపదేశక్రమమును కొంచెము తెలిసికొనవచ్చును. శిష్యుడు తన యుద్దేశమును తెలిపినతోడనే మొదట గురువు శిష్యునకు బ్రహ్మోపదేశము జేయును. ఎట్లన—"నీవు కేవలశరీరమాత్రుడు కావు. నీవు బ్రహ్మాంశభూతుడవు. నీవును బ్రహ్మయు ఒకటె. కేవల శరీరమాత్రమునకై నీవు జీవింపదగదు. నీ బ్రహ్మత్వమును రూఢిపఱచుకొనుటకు దగినమార్గమున నడవదగినవాడవు. ఇంతవఱకు నీవని భావించియుండు శరీరమునకు ప్రాణభూతమగు చేతనము నీవు. చేతనుడగు నీకు వశముగవర్తించు నటుల దేహేంద్రియములను నీవు స్వాధీనపఱచుకొనవలెను. నిన్ను దగ్గరచేర్చుకొని నీకు ఉపదేశము సేయు నేనును బ్రహ్మనే, బ్రహ్మాంశభూతుడనే. దేవుడే గురురూపమున నున్నాడని భావించి గురువునుండి కావలసిన అధ్యాత్మవిద్యనూ ధర్మస్వరూపమునూ నేర్వవలెను. దేవుని ఎట్లు సేవించవలెనో అట్లే గురువునుకూడ సేవించవలెను. నిన్ను రక్షించుటకై నేను ఉపాసించు బ్రహ్మకే నిన్ను సమర్పించుచున్నాను." ఈ విధముగ ఉపదేశింపబడిన బ్రహ్మచర్యమును అనుష్ఠించుటచే శిష్యుని చిత్తము పరిపక్వము కాగా బ్రహ్మయో అథవా తన్నియమితులగు దేవతలో ప్రేరేపిం

పగ గురువు శిష్యునకు అతని మనఃపాకానుసారముగ తత్త్వోపదేశముజేసి పురోవృద్ధిసాధకమగు ధర్మమార్గమును ఉపదేశించును. ఇవ్విధమున, తాను బ్రహ్మాంశభూతుడనియు, గురుముఖముగ బ్రహ్మయు దేవతలు ఋషులును తనకు ఉపదేశింతురనియు సంపూర్ణశ్రద్ధాభక్తులతో నమ్మి ఆచరించు బ్రహ్మచారి ఈజన్మమున తన పురోవృద్ధికి కావలసినదంతను గురుముఖముగ తెలిసికొనును. ఇదంతయు ఋషుల అనుగ్రహమువలననే సిద్ధించునదికాబట్టి బ్రాహ్మణుడు ఋషులకు ఋణియగుచున్నాడు.

## దేవఋణము

6. బ్రాహ్మణునందు గనబడు ఇంద్రియ-మనో-బుద్ధుల అధిక పాటవము దేవతానుగ్రహమువల్ల లభ్యమగుటబట్టి అతడు దేవతలకు ఋణియై యున్నాడు. ఇట్టి కరణపాటవము దేవతల కార్యమే. వారు మనుజునకు దగిన సంనివేశసందర్భములను జతపఱచి బీజరూపములగు కరణశక్తులు అంకురించి పెరుగునట్లు చేయుదురు. కల్పాదినుండి బహుకాలము ఇవ్విధమైన దేవతల యత్నవిశేషముచే మనుజుని ఇంద్రియ-మనో-బుద్ధులకు ఆంతరబాహ్యప్రపంచములను గ్రహించు శక్తి గలుగును. తరువాత ఆ కరణములను విషయముల ప్రక్కనుండి వెనుకకు త్రిప్పి అంతరాత్మయగు బ్రహ్మయందును బ్రహ్మాంశభూతమగు జీవచైతన్యమందును స్థిరముగ నిలుపుటకు శక్తిగలుగును. ఇట్టి శక్తిగలిగి మనుజుడు బ్రహ్మనిష్ఠుడు కాగా అతనిద్వారముగ బ్రహ్మచైతన్యము సదా ప్రవహించుచుండును. అపుడు అతడు లోకపాలకులగు దేవగణముల కార్యమున సహాయపడుటకు అర్హుడగును. అతని

పురోవృద్ధియును లోకపాలనార్థమగునట్టి కార్యముజేయుట మూలకముగనే సిద్ధించదగినదై యుండును. ఇదియే యాగదీక్షకు సరియైన కాలము. అపుడు మనుజుడు తనజీవితమంతనూ శక్తినంతనూ భగవంతుని సేవయందే చెల్లించుటకు దృఢసంకల్పము జేసి తన్ను భగవదర్పణచేసివేయును. ఇట్టివ్రతము బట్టినవానిని శాస్త్రము బ్రాహ్మణుడని చెప్పుచున్నది.

## ఎట్టివాడు బ్రాహ్మణుడు

7. నిజమైన బ్రాహ్మణుని స్వరూపమిట్టిదని యిపుడు మనము చెప్పవచ్చును. బ్రాహ్మణుడనగా అనామయమగు శుద్ధమగు దేహముగలవాడు; జీవబ్రహ్మల ఐక్యమును గురూపదేశమూలకముగనూ యుక్తివలననూ తెలిసి, అట్టి ఐక్యమును అనుభవమున రూఢిపఱచుకొనుటకు యత్నించువాడు; దేహేంద్రియమనస్సులను చేతనుడగు అంతరాత్మని సంకల్పమునకు అనుకూలముగ వర్తించునటుల చేసి యుండువాడు; గురుముఖముగ తనపురోవృద్ధికి కావలసిన విద్యనూ ధర్మమునూ తెలిసికొని యుండువాడు; దేవతలను ఆహ్వానముచేసి వారిలోని బ్రహ్మచైతన్యము తనద్వారా ప్రవహించుటకు అవకాశము కల్పించువాడు; తన శక్తినంతను భగవంతునకును తన్నియమితులగు లోకపాలురకును సమర్పించి వారిపనినే చేసి తనజీవితమంతను పవిత్రముచేసికొనువాడు.

## యథార్థబ్రాహ్మణ్యము జాతికృతము గాదు

8. ఇందువలన యాగదీక్ష వహించినవాడు బ్రాహ్మణుడని నిష్పన్నమగును. జగదీశ్వరుడగు దేవునకు జీవితమంతను సమర్పించి

ఈశ్వరమహిమ ప్రకటమగుగాక యనియే సర్వప్రయత్నముచేసి యా వచ్ఛక్తి పనిచేయునతడు బ్రాహ్మణుడని వెనుకటి విచారమువల్ల తీర్మానమగును. సద్వంశజులగు మాతాపితృవులనుండి జన్మమును పొంది వారిచే బాల్యమున సుశిక్షితుడై గురుకులమున బ్రహ్మచర్యము నాచరించుటంతయు యాగదీక్షను వహించుటకు యోగ్యుడగుటకే. అపుడు స్వార్థత్యాగముజేసి సర్వభూతహితార్థముగనే జీవించ వలెనను దృఢసంకల్పము జేయుటకు ఉద్యుక్తుడగును. కాబట్టియే దీక్షితుడైన వాని గురించి—"దీక్షితోయం బ్రాహ్మణః," "అదీక్షిష్టాయం బ్రాహ్మణః"—"ఇతడు దీక్షవహించి బ్రాహ్మణుడయ్యె" అను వాక్యముచే దేవతలకును మనుష్యులకును దీక్షితుడు బ్రాహ్మణత్వమును పొందినదానిని ఋత్విక్కులు తెలియ జేయుదురు. భగవంతుని—అనగా బ్రహ్మయొక్క—సేవజేయుటకు తన్ను సమర్పించుకొనెను గాన ఇతడు బ్రహ్మనిష్ఠుడు అనగా బ్రాహ్మణుడు అయెనని యీ నివేదనవాక్యముయొక్క అభిప్రాయము. ఈ వాక్యతాత్పర్యమును శ్రుతి యివ్విధమున వివరించియున్నది—

అథ యద్బ్రాహ్మణ ఇత్యాహ । అనద్ధేవ వా అస్యాతః
పురా జానం భవతి । ఇదం హ్యాహుః—రక్షాంసి యోషిత
మనుసచంతే తదుత రక్షాంస్యేవ రేత ఆదధాతీతి । అథా
త్రాద్ధా జాయతే యో బ్రహ్మణో యో యజ్ఞాజ్జాయతే ।
తస్మాదపి రాజన్యం వా వైశ్యం వా బ్రాహ్మణ ఇత్యేవ
బ్రూయాత్ । బ్రహ్మణో హి జాయతే యో యజ్ఞాజ్జాయతే ॥

(శతపథబ్రాహ్మణము 3 – 2 – 1 – 40)

"బ్రాహ్మణు డయ్యెనని చెప్పియున్నదిగదా! దాని తాత్పర్య మేమనగా—ఈ దీక్షకు పూర్వముండిన బ్రాహ్మణత్వము ప్రత్యక్షముగాని యటులనే. ఏలయనగా, రాక్షసులు స్త్రీలవెంబడి వెళ్లుచు రాక్షసులే రేతస్సేకము జేయుచురని చెప్పుదురు. అయితే ఇక్కడమాత్రము బ్రహ్మనుండి, అనగ యజ్ఞమునుండి, జన్మించువాడు (యజ్ఞదీక్షితుడు) ప్రత్యక్షముగనే బ్రాహ్మణుడై పుట్టుచున్నాడు. కాబట్టియే (దీక్షితుడగు) క్షత్రియుని వైశ్యునికూడ బ్రాహ్మణుడనియే చెప్పవలెను. యజ్ఞమునుండి పుట్టువాడు బ్రహ్మనుండియే పుట్టువాడుగదా!" (కాబట్టి దీక్షితులైన క్షత్రియ వైశ్యులు బ్రాహ్మణులే.)

ఇందునుండి మనము తెలియదగిన దేమనగా—యాగదీక్షితునకు సిద్ధించు ధర్మానుష్ఠానజన్యమగు బ్రాహ్మణ్యమే వేఱు, వంశపారంపర్యముగ అధ్యాపనాది వృత్తివిశేషమువలన సిద్ధించు బ్రాహ్మణ్యమే వేఱు. వంశపారంపర్యముగ స్వభావసిద్ధమైన ఇట్టి యోగ్యతావిశేషము ననుసరించియే బ్రహ్మ—క్షత్ర—వైశ్య—శూద్రులను వృత్తికృతవిభాగము చేయబడియున్నది. యాగదీక్షవలన సిద్ధించు బ్రాహ్మణ్యము అట్టిదికాదు. యావజ్జీవితమును భగవత్కైంకర్యమునకు సమర్పించునతడు యాగదీక్షితుడు. అతడే యథార్థబ్రాహ్మణుడు. ఏవంశమున బుట్టినను ఏవృత్తి నవలంబించినను అనగా బ్రాహ్మణాదిజాతిచతుష్టయమున ఏజాతిన పుట్టినను, ఆడదైనను మగవాడైనను, భగవత్సేవయందే యావజ్జీవము యావచ్ఛక్తి పనిచేయ దృఢసంకల్పము చేసినవారు యథార్థబ్రాహ్మణులని తాత్పర్యము.

### బ్రాహ్మణుడు అవశ్యము ఋణత్రయమును తీర్చదగును

9. పూర్ణమైన బ్రాహ్మణత్వపదవిని పొందవలెననిన, మనుష్యుడు దేవ-పితృ-ఋషులకు ఋణి కావలసియే యుండుననునది పూర్వమే స్పష్టమయినది కదా. కాబట్టి బ్రాహ్మణుడైనవాడు ఆ దేవతాదులనుండి తనకు గలిగిన ఉపకారమునకు దగిన ప్రత్యుపకారము చేసి వారి ఋణమును తీర్చుట న్యాయముగ అతని కర్తవ్యముగ నున్నది. దేవతాదులకు మానవకోటియొక్క పురోవృద్ధి తప్ప ఇతర ప్రయోజనార్థమైన పనియే లేనందువలన, బ్రాహ్మణుడు అట్టి పురోవృద్ధికొరకైన వారిపనియందు సహాయభూతుడై ఆ పనియందు తాను ఒక్కొక్క అంశము నొనరించి వారి కార్యభారమును తగ్గించుచు, మానవకోటియొక్క పురోవృద్ధిని అతివేగముగ ముందుకు సాగించుచు, వారి ఋణమును తీర్చికొనదగినవాడు.

### సేవామార్గమే బ్రాహ్మణుని పురోవృద్ధికి సాధనము

10. ఇవ్విధముగ దేవ-పితృ-ఋషులకు అనుకూలుడై వారిపనియందు సహాయపడుటవలన బ్రాహ్మణుడు తాను లక్ష్యముగ నుంచుకొనియుండు పరమపదముపై పున వాస్తవముగ ముందుముందు పోవువాడగును. వస్తుతః అట్టివాని పురోవృద్ధియంతయు దేవాదులపనులందు ఇవ్విధముగ సహాయపడుటవలననే సిద్ధించదగినదై యున్నది. ఇట్టి సేవామార్గమును ప్రవేశించుటకై దాని ద్వారమున కాచుకొనియుండువానికి, అథవా ఇపుడే ఆమార్గమున బ్రవేశించినవానికి, దేవాదులకు సహాయపడుటయనునది అప్పుతీర్చుట యెట్టులనో అట్టులనే అవశ్యముగ ప్రయత్నపురస్సరముగ చేయదగు వేదప్రయోజ

నములేని ఒక కష్టకార్యముగనే తోచవచ్చును. కాని వాస్తవమందు ఆ మార్గద్వారముగనే బ్రాహ్మణునకు తాను లక్ష్యముగ నుంచుకొని యుండు స్థానమును, అనగా జగదీశ్వరునియందు ఐక్యమును, సాధించుట శక్యము. బ్రాహ్మణుడు లోకపాలకుల సంఘముతో జేరి పనిచేయుటవలన ఆ సంఘద్వారముగ నెట్లో అట్లునే తనద్వారముగగూడ ఈశ్వరుని చైతన్యము ప్రవహించులాగున చేసికొనును. లోకపాలకసంఘద్వారముగనె ఈశ్వరుడు ప్రపంచగతిని నడిపించుచున్నాడు కావున ఆ సంఘముయొక్క పనులకు బ్రాహ్మణుడేమి సహాయముచేసినను అది ఈశ్వర సేవయే యగును. బ్రాహ్మణుడు ఇట్టి లోకపాలకుల కార్యమున సహాయపడుట హెచ్చుచురాగ మానవకోటి మొదలగు ప్రాణివర్గములయొక్క పురోవృద్ధికి గావలసిన బ్రహ్మచైతన్యప్రవాహము ప్రవహించుటకు యోగ్యమైన ద్వారమగును. ఇట్లు కొంతకాలము నడిచినపైన భగవత్కైంకర్యరూపమగు పనిని చేయుట అతనికి అప్రయత్నసిద్ధమై స్వభావముగ పరిణమించును. అదొకటే తాను జీవించి పనిజేసి అనుభవింపదగు సంతోషముగ తోచును. ఇట్టి సేవామార్గముయొక్క పరమావధిని సమీపించగ నిజమైన తనబ్రహ్మత్వత్వము బాగుగ అతని అనుభవమునకు వచ్చును. ఏలయనగా, అపుడు అతనిద్వారముగ భగవచ్ఛక్తి ప్రపంచముయొక్క పురోవృద్ధికి గావలసినట్లంతయు ప్రవహించును. ఈరీతిగ లోకపాలకులతోగూడ పనిచేయుటవలన బ్రాహ్మణుడు బ్రహ్మపదవికి వచ్చిచేరును. ప్రజాపతిబ్రహ్మయొక్క పదవియేకదా బ్రాహ్మణుడు పొందవలెనుకొనియుండు సద్గతి.

## బ్రాహ్మణుని సేవాధర్మము

11. ఈదృష్టితో జూచినట్లైన "ఏష వా అనృణో యః పుత్రీ యజ్వా బ్రహ్మచారివాసీ"—"ఎవడు పుత్రవంతుడో యాగము చేయువాడో బ్రహ్మచారివాసియో అతడే ఋణవిముక్తుడు" అను శ్రుతివాక్యతాత్పర్యము యానత్తును గ్రహించుట మనకు సాధ్యమగును. కుటుంబమును యోగ్యమైన విధానముతో సాకుచు, స్వార్థమును త్యజించి పరసేవనే చేయుచు, బ్రహ్మపరుడై బ్రహ్మనిష్ఠుడై జీవించుచుండు బ్రాహ్మణుడు దేవాదిలోకపాలకుల సంఘమున కియ్యవలసిన అప్పును తీర్చినవాడగును. అపుడు మానవలోకమును వదిలి పైని లోకమండలమునకు పోవుటకు ఆటంకమేమియు నుండదు. ఇది ఆ శ్రుతివాక్యముయొక్క ముఖ్యతాత్పర్యము.

## గృహస్థ ధర్మముచే పితృ-ఋణవిముక్తి

12. ఇక్కడ సూచించిన బ్రాహ్మణధర్మమును మఱియు స్వల్పవిస్తారముగ విచారించి చూతము. బ్రాహ్మణులైనవారు—అనగా ఈశ్వరసఖ్యమును గోరువారు, జీవాత్మని బ్రహ్మత్వమును రూఢిపఱచుకొన యత్నించువారు—మగవాండ్లైనను ఆడవాండ్లైనను సరే, మొదట చేయదగు అతిముఖ్యకార్యమేమనగా, సహధర్మచారమునకు తగినవారిని వెదకుట. ముక్తులై అమృతానందమును పొందవలెనసువారి ప్రథమకర్తవ్యము వివాహధర్మాచరణమని కనబడుచున్నది.

ఏతదర్థమై వివాహము చేసికొనువారిద్దరు మొదలు బ్రాహ్మణులుగ నుండవలెను, అనగా, ఇద్దరును బ్రహ్మనిష్ఠులై ఒకే వ్రతము

నవలంబించినవారుగ నుండవలెను. ఈశ్వర సమత్వముపొంది జగదీశ్వరునియందు ఏకీభావము పొందవలెనను ఉద్దేశముతో ఇద్దరును భగవంతునిసేవయందును దేవాదిలోకపాలసంఘుసేవయందును నిరతులై యుండవలెను. ఇద్దరును బాల్యమున గురుకులవాసము చేసి గురువునుండి ఉపదేశము పొంది గురూక్తరీతిన బ్రహ్మచర్యానుష్ఠానముచే దేహేంద్రియమనస్సులను యథోచితముగ వశపఱచుకొని, ఆత్మవిద్యయందును ధర్మమార్గమునను ముఖ్య తత్వాంశములను గురుముఖముగ తెలిసికొనియుండవలెను. ఇట్టి గురుకులవాసమువల్ల వివాహమునకు పూర్వమే వారిద్దరికిని ఆత్మగుణసంపత్తును ఆత్మసంస్కారమును యథోచితముగ సిద్ధించియే యుండును.

ఇదిగాక, వేదోక్తప్రకారము వివాహసంబంధము చేసికొననిచ్ఛయించు స్త్రీపురుషులు భిన్నగోత్రులుగ నుండవలెనని విధియున్నది. అనగా ధర్మవిషయమగు వారి శీలస్వభావములు భిన్నములై యుండవలెనని యర్థము. వారునేర్చిన ధర్మమార్గములు వేఱ్వేఱు సంప్రదాయములుగ నుండవలెను. అట్టి స్త్రీపురుషులు వివాహముచేసికొని చేరిజీవించుటవల్ల ఒకరినల్లనొకరికి సహాయవిశేషము గలుగును. ఒకరియందు లేనియంశము మరియొకరినుండి వచ్చిచేరును. వివాహముఖ్యమంత్రములు సూచించు విధముగ—వివాహమనగా స్త్రీపురుషులిద్దరు చేరి దేవతాసంనిధానమున చేసికొనునొక ప్రమాణము. అదెట్లన — ధర్మపరులై అన్యోన్యప్రీతియుతులై పరస్పరానురక్తులై—సంకల్పము, వ్రతము, ఆరాధనము, లోకవ్యవహారము, భోగము, ఇవే మొదలగు—మనోవాక్కాయ కర్మలనన్నిటను ఏకీభవించి సత్సంతానార్థమై పరస్పర సహాయార్థమై కర్మాచరణార్థమై

యావజ్జీవము చేరియుందుము అని సంకల్పించి ప్రమాణము చేసికొనుట. ప్రమాణపూర్వకముగ చేసికొనిన యిట్టిసంకల్పమును నెరవేర్చుటయే భార్యాభర్తల కర్తవ్యము. ఇట్టి దంపతులనుండి వీర పురుషులును ఋషులును దేవసములును పుట్టుదురని శాస్త్రము జెప్పుట యేమి యాశ్చర్యము! అట్టి తల్లితండ్రులనుండి పుట్టి వారిచే యుక్తవిధముగ పెంచబడిన సంతానము లోకపాలకులగు పితృగణముయొక్క ప్రజాభివృద్ధి కార్యమునకు ఎంతో సహకారి యగును గదా!

## గృహస్థుని బ్రహ్మచర్యమువల్ల ఋషి-ఋణవిముక్తి

13. గృహస్థునిధర్మమున బ్రహ్మచర్యమును చేరియున్నది. వేదోక్తవిధానప్రకారము గృహస్థధర్మము నాచరించుటయందే ఋణవిమోచనము చేయదగు బ్రహ్మచర్యము చేరియున్నదని శాస్త్రము చెప్పుచున్నది. అదెట్లన—

> అత ఊర్ధ్వం బ్రహ్మచర్యం యేనానృణోభవతి—స్వదార ఇత్యేకం, మంత్రవత్ప్రయోగ ఇత్యేకం, ఋతావిత్యపరం.

(బోధాయన గృహ్యపరిభాషా సూత్రము 1-1-4,5,6,7.)

"బ్రహ్మచర్యాశ్రమము గడిచినపైన ఋణవిమోచనము చేయు బ్రహ్మచర్యము ప్రాప్తమగును. తనభార్యయందు మాత్రము మంత్రవత్తుగ ఋతుకాలమునమాత్రము గర్భాధానము చేయుటయే అట్టి బ్రహ్మచర్యము." ఇట్లు వేదోక్తవిధిప్రకారముగ వివాహితులైన

దంపతులు వివాహానంతరముకూడ బ్రహ్మచర్యము నాచరించదగిన వారు. కేవల విషయసుఖలంపటులు గాక వారు బ్రహ్మనిష్ఠలోనుండ దగు. గృహస్థధర్మమున బ్రహ్మచర్యమనునది ముఖ్యధర్మము. గృహస్థదంపతులు సంతానార్థమై చేరుటకూడ, బుద్ధిపూర్వకముగ భగవత్కార్య నిర్వాహ ముద్దేశించి మానవకోటియొక్క ధర్మాభివృద్ధి యందు దృష్టినుంచి చేయుపనియే కాని కామపురుషార్థసిద్ధికొఱకు కాదు. బాల్యమున గురుసమీపమందు జేయు బ్రహ్మచర్యనియమానుష్ఠానముచే దేహేంద్రియసంఘాతమును ఆత్మవశము చేసికొనుటకు ప్రారంభించిరికదా. ఇట్టి దేహేంద్రియనిగ్రహమును వివాహానంతరముకూడ ప్రౌఢవయస్కులైన గృహస్థులు పూర్వోక్త రీతిన అభ్యాసముచేయుచునే యుండదగు. ఈవిధముగ తాను బ్రహ్మచర్యమందుండుట కాక తమ బిడ్డలనుకూడ ఆమార్గమునకు తెచ్చుటకు ప్రయత్నము చేయుమగు. మఱియు ఇతరులు బాలురును బాలికలును యోగ్యులగువారు అపేక్షించినట్లైతే వారికిని బ్రహ్మచర్యానుష్ఠానపురస్సరముగ ధర్మమార్గమును ఉపదేశించుచుండును. ఇవ్విధముగ బ్రాహ్మణుడు ఋషిఋణమును తీర్చికొనును.

## గృహస్థుని యజ్ఞమువల్ల దేవ-ఋణవిముక్తి

14. ఇదిగాక గృహస్థధర్మము సదా యాగరూపముగనే యుండును. గృహస్థుడు జగదీశ్వరుని సేవయందును దేవగణసేవయందును సదా యావచ్ఛక్తి పనిచేయుచుండును. దేవాది లోకపాలకులసంఘముతోజేరి పనిచేయుచు ప్రపంచమును పురోభివృద్ధికి తెచ్చుటయే వాని జీవితముయొక్క ముఖ్యోద్దేశముగ నుండును. భగవత్కైం

కర్యమునసే నిరతుడగు బ్రాహ్మణుడు తనమూలకముగ భగవదను గ్రహము లోకమునకు ప్రవహించి మానవులు మొదలగు ప్రాణివర్గ ముల పురోభివృద్ధికి కారణమగునట్లు చేయును. ఈరీతిగ ప్రపంచ స్థితి కారకుడగు విష్ణురూపుడైన భగవంతునియందు తన ఏకీభావమును సాక్షాత్కరించును. ఇదే సోమయాగముయొక్క తాత్త్వికార్థము, యథార్థబ్రాహ్మణులు సాక్షాత్కరించు సోమానుభవము. సోముడనగా విష్ణువు. ఎవనియందు ఈ ప్రపంచమంతయు నెలకొని యున్నదో, ఎవనివిభవమే విభవవంతములగు సర్వవస్తువులందు ప్రకాశించునో, అట్టి విష్ణువే సోముడు. ఇట్టి సోముని స్వరూపమును మంత్రద్రష్టయగు నొక మహార్షి నర్యుడు ఇట్లు వర్ణించియున్నాడు—

సోమేనాదిత్యా బలినః సోమేన పృథివీ మహీ ।
అథో నక్షత్రాణామేషాముపస్థే సోమ ఆహితః ॥
సోమం మన్యతే పపివాన్ యత్సంపింషంత్యోషధిం ।
సోమం యం బ్రహ్మాణో విదుర్న తస్యాశ్నాతి కశ్చన ॥
(ఋగ్వేదము ౧౦-౮౫, ౨౩)

“సోమునిబలమే ఆదిత్యులందుండునది. సోముని మహాత్త్వమునల ననే భూమి ‘మహి’ (పూజ్య) యైయుండునది. మఱియును ఈ నక్షత్రములలోపలకూడ సోముడే నెలకొని యున్నాడు. సోమలత ను పిండి ఆరసమును త్రాగి సోమపానము చేసితినని భావించుట కలదు. కాని బ్రాహ్మణులు తెలిసికొనియుండు సోమము ఎవరును అట్లు తినదగినది కాదు.”

బ్రాహ్మణుడు ప్రపంచపురోవృద్ధికి గావలసిన ఈశ్వరచైతన్యము ప్రవహించదగిన దారియగుటద్వారా దేవతలకార్యమున సహాయ పడును. ఇదే యజ్ఞము. దీనివలన దేవతలకార్యము సులభముగ ముందుసాగుటవలన దేవఋణము తీరిపోవును. తత్త్వవిచారకుడై కాని, భౌతికతత్త్వజ్ఞుడై కాని, అథవా ఇతరవిధముగ జనోపకారార్థములగు పనులను చేసి కాని, లోకహితముకొరకే పనిచేయువాడు దేవఋణ మును తీర్చుచుండును. ఈరీతిగ, దేవగణము చేయదగు లోకహిత కార్యమున తాను సాక్షాత్తుగ సహాయపడుటయే కాక, తనకంటె పిన్నవాండ్లను అదేరీతిగ లోకహితకార్యమున ప్రవేశించి దేవకార్య మునకు సహాయపడునటుల ప్రేరణచేయును.

## సేవామార్గముయొక్క పరమావధి

15. "మర్త్యులైనవారందరు జగన్నాయకుడగు దేవుని సఖ్య మును పరింతురు గాక" అను (యాగ విధాయక) వేదశాసనాను సారముగ మరణములేని పదవిని పొందనిచ్చయించు బ్రాహ్మణుడు నడవదగిన సేవామార్గమిట్టిది. భగవంతునితో పూర్ణముగ నేకీభవించి జీవాత్మని బ్రహ్మత్వమును సాక్షాత్కరించు వఱకు మనుష్యుడు మర ణమునుండి తప్పించుకొనలేడు. ఇట్టి బ్రహ్మైత్మత్వ సాక్షాత్కార సిద్ధి నపేక్షించువాడు పరమేశ్వరుని శక్తిరూపులైన బ్రహ్మ విష్ణు శివుల కార్యములను లోకమున నిర్వహించు పితృ-దేవ-ఋషులతో జేరి పనిచేసి తనయందు లీనముగనుండు బ్రహ్మ-విష్ణు-శివాత్మక మగు త్రివిధశక్తిని వ్యక్తపఱచుకొనవలెను. ఇట్టి వేదోక్తసేవా మార్గము మనుష్యుని అంతరాత్మని సర్వతోముఖమైన అభ్యుదయ

లకును సామాన్యసామరగృహస్థులకును బహువ్యత్యాసము గలదు. బాహ్యాగ్నుల నుంచుకొని అగ్నిహోత్రాది క్రియల జేయుటయే సామాన్యసామర గృహస్థులాచరించు ధర్మము. వేదోక్తప్రకారముగ ముఖ్యధర్మమాచరించు గృహస్థశ్రేష్ఠుడుంచు అగ్ని బాహ్యాగ్ని కాదు. మనుజునందు జాజ్వల్యమానముగ ప్రకాశించు పరమాత్మయే అతడారాధించు అగ్ని. పరమేశ్వరునియొక్కయు తన్నియమితులైన లోకపాలకులయొక్కయు సేవయందు నిరతులైనవారి హృదయమున—మనోబుద్ధులందు—పరమాత్మాగ్ని సదా సకలవిభవసౌందర్యాది గుణములతోగూడి ప్రకాశించుచుండును. ఇట్టి అగ్నియు ఇట్టి సేవారూపమగు పనియు వేదోక్తధర్మనిరతుడగు గృహస్థశ్రేష్ఠునందు ఎప్పుడును లుప్తముకానేరవు. ఈ రెండు చేరియే సంన్యాసమును యోగము నగును. సంన్యాసమనినను యోగమనినను ఒకటేయని శ్రీకృష్ణభగవంతుడు సెలవిచ్చియున్నాడు—

> యం సంన్యాసమితి ప్రాహుః యోగం తం విద్ధి పాండవ।
> న హ్యసంన్యస్తసంకల్పో యోగీ భవతి కశ్చన ॥
>
> (భ. గీ. 6–2)

"అర్జునా! జనులు సంన్యాసమని చెప్పుదానినే యోగమని తెలిసికొనుము. సంకల్పసంన్యాసము చేయనివాడెవడును యోగి కానేరడుకదా!" మనుస్మృతి మొదలగు ధర్మశాస్త్రములందు గృహస్థుని గురించి విధించియుండు కర్మకలాపము వేదోక్తసేవామార్గముయొక్క ఛాయారూపము. ద్రవ్యమయమగు యజ్ఞక్రియయు దానికి సంబంధపడిన ప్రతీకముద్రాదులును ఇవన్నియు వాస్తవక్రియా

పదార్థముల ఛాయామాత్రములై తత్సూచకములుగ నున్నవి. బ్రహ్మ యజ్ఞము, పితృయజ్ఞము, దేవయజ్ఞము అను నీ క్రియలన్నిటను మనము చేయునదేమనగా మంత్రముల జపించుట, నీళ్లను విడుచుట, అగ్నియందు ద్రవ్యములను హోమము చేయుట, ఇంతియేకదా! దేవాదిలోకపాలకులసంఘముతో వెనుక చెప్పబడినరీతిన ప్రపంచమునకు హితకరమైన వ్యాపారమును సాక్షాత్తుగ చేయుటకును దానికిబదులుగ బ్రహ్మయజ్ఞాది ద్రవ్యమయయాగములను మాత్రము చేయుటకును ఎంతవ్యత్యాస మున్నదో కనవచ్చును. ఇప్పటి విధాన ప్రకారము సామాన్యముగ సంన్యాసాశ్రమమువాడు కూడ అగ్ని సంబంధమగు క్రియల వదలినను ఇతరవిధమగు అనేక ద్రవ్యమంత్రాత్మక క్రియలనే చేయవలసి యుండును. అతడు తన స్వాంతశుద్ధి సంస్కారములకొఱకే ప్రయత్నము చేయుగాని బుద్ధిపూర్వకముగ లోకపురోవృద్ధిగుఱించి పాటుపడుట లేదు. అట్టి సంన్యాసిధర్మమును వేదోక్తగృహస్థధర్మముతో బోల్చిచూచిన, అది అతి నికృష్టమనియే తోచును. అటులనే జలాంజలులనిచ్చి, ఘృతహోమము చేసి, పశుయాగమున మాంసహోమము చేయుటకై పశువధరూపమైన ఘోరకృత్యమునుగూడ చేసి, ఋణత్రయ విముక్తుడనైతివని యెంచు గృహస్థుని ధర్మమేమో నికృష్టమని చెప్పవలసినదే లేదు.

## వేదోక్తసేవామార్గము కర్మకాండాతీతము

17. ఈశ్వరనియతమగు లోకపాలకసంఘముతోజేరి ప్రపంచమున సర్వభూతహితముకొఱకు స్వప్రయోజనదృష్టి లేక పనిచేయుచు వేదోక్త కైంకర్యమార్గమున వర్తించు స్త్రీలకును పురుషులకును

కేవల ద్రవ్యమంత్రాత్మకములగు క్రియలను చేయవలసిన నక్కఱ లేదు. వేదముయొక్క కర్మకాండను బట్టియే ఈ విషయమును నిర్ణయింపవచ్చును. అదెట్లన—బ్రాహ్మణత్వసంపాదకమగు దీక్షా సంస్కారమును గుఱించి వెనుక నే ఉపన్యసించితిని గదా. ఇప్పుడు ఆచరణమునం దుండు దీక్షాసంస్కారము బహుకర్మకలాపయుక్తముగ నే యున్నది. కాని దీక్షాస్వరూపమును దానికి చేరిన మంత్రముల బట్టి నిర్ణయింపవచ్చును. స్వార్థపరతను బొత్తిగ వదిలి సంకల్ప-మనన-విజ్ఞానరూపములగు చిత్తవ్యాపారముల నన్నిటిని, వాచిక-కాయిక వ్యాపారముల నన్నిటిని పరమేశ్వర ధ్యానమందును భగవంతుని సేవయందును మాత్రము చెల్లించుటయే దీక్షయని ఆ మంత్రములనుండి నిర్ణయమగును. దీక్షితుడగువానికి జాగ్రదవస్థయందే మో దేహేంద్రియమనస్సులను ఇట్టి స్థితిలో నుంచుట సాధ్యమే. రాత్రి నిద్రోన్ముఖుడు కాగా గాఢనిద్రలో రాక్షసగణములు తనపైబడ కుండునటులను తాను సకాలమున మేలుకొనునట్లును అగ్నిని-అనగా భక్తిశ్రద్ధాయుక్తమగు తనమనస్సున ప్రకాశించు పరమాత్మను—మేలుకొని యుండునట్లు వేడుకొనును. తిరిగి మధ్యరాత్రియందు మేలుకొని అగ్నిని అంతవఱకు తనవ్రతమును కాపాడినందునకు గాను స్తుతించును. మఱల బ్రాహ్మముహూర్తమున మేలుకొని తన మనస్సు సదా భగవన్నిష్ఠమయియే యుండుగాక యనియును, ఈశ్వరశక్తి తనలో ప్రవేశించి తనను సర్వకార్యసమర్థునిగ జేయుగాక యనియును, తాను యావజ్జీవము స్వార్థపరతను వదిలి ఈశ్వర సేవ చేయుచు సంసారపారమును దాటుగాక యనియును దేవుని ప్రార్థించును. తరువాత మనోలోకనివాసులును పునఃప్రేరకులు

నగు దేవతలను తన సంరక్షణార్థమై ప్రార్థించును. ఈ సందర్భమున శ్రుతియందు బ్రహ్మవాదులు అత్యుచితమైన యొక ప్రశ్న చేసియున్నారు. అదేమనగ — ప్రతినిత్యము సాయంప్రాతఃకాలముల జేయదగు అగ్నిహోత్రహోమము దీక్షితుని గృహమున జరుగవలెనో? జరుగకూడదో? అని. కూడదనే యుత్తరము. ఇప్పటి ఆచారమునగూడ దీక్షితుడు దీక్షాకాలమున సాయంప్రాతః అగ్నిహోత్రహోమము జేయుటలేదు. ఒక సంప్రదాయప్రకారము దీక్షితుడు సాయంప్రాతఃకాలముల సంధ్యావందనమును కూడ వదలవలసినదే. ఈ అగ్నిహోత్రహోమమును సంధ్యావందనమును దీక్షితుడు రాత్రికాలమున నిద్రకు పూర్వమునను అనంతరమునను చేయదగు పరమాత్మధ్యానమునకు బదులుగ నేర్పడిన క్రియలేకాని వేఱుకావు. దీక్షితుడు సాయంప్రాతఃకాలములందు అగ్నిహోత్రక్రియలను చేయకూడదనుటకు శ్రుతి చెప్పు కారణము అతి అర్థగర్భితముగ నున్నది. ఆకారణమేమనగా — దీక్షితుడు తననే భగవంతునకు సమర్పించియుండుటవలన ఆ దీక్షితుడే హవిస్సుగ నున్నవాడు. కాబట్టి దీక్షితుడు అగ్నిహోత్రహోమము చేయుటయన దీక్షితుని శరీరమునందే ఒకభాగమును ఖండించి అగ్నియందు హోమము చేయుటయగును. అది కూడదు. అందుచే దీక్షితుని వధచేయవలసి వచ్చును. అయినను అగ్నిహోత్రపరంపర తప్పిపోవుట లేదు. ఏలయనగా — దీక్షితుడు బ్రాహ్మముహూర్తమున దేవతాప్రార్థనజేసి తరువాత పయఃపానము జేయును. అది దేవతల కాహారమగును. పయఃపానముచే ప్రాణతృప్తియై, తదధిష్ఠాతలగు దేవతలకును తృప్తి యగును. కాబట్టి ఈ పయఃపానమే అగ్నిహోత్రహోమమగును.

ఇదే దీక్షితుడు అగ్నిహోత్రహోమము చేయగూడదనుటకు శ్రుతి చెప్పియుండు కారణము. కర్మకాండదృష్టితో చెప్పిన కారణమిది. కర్మనిష్ఠునకు ఇట్టి కారణము సమర్పకముగ నుండవచ్చు. అట్లుండినను విచారకులకు ఈ కారణోపన్యాసముచే కర్మానుష్ఠాన విషయమున నొక తత్త్వాంశము వెలువడుచున్నది. అదేమన— వాస్తవ దీక్షితుడు సర్వవ్యవహారములందును స్వప్రయోజనాపేక్షను వదిలి కేవలము భగవంతుని సేవయందును లోకపాలకుల సేవయందును ఆసక్తుడుగ నుండును గాన అతనికి ద్రవ్యయజ్ఞరూపమగు యజ్ఞము అనావశ్యకము. సామాన్యుడైనవాడు అట్టిసేవయందు తన జీవితమును తన్నును సమర్పించుటకు మాఱుగ తనకుజేరిన ఎవ్వియో కొన్ని బాహ్య ద్రవ్యములను దేవతలనుద్దేశించి సమర్పించును. కాబట్టి ఏ స్త్రీలు పురుషులు తమ బ్రహ్మత్వమును వ్యక్తపఱచుకొన నిచ్ఛయించి ఈశ్వరునకును లోకపాలకుల సంఘమునకును తమ యావజ్జీవితమును సమర్పించి మానవకోటియొక్కయు సర్వప్రపంచముయొక్కయు పురోవృద్ధికై సదా యావచ్ఛక్తి పనిచేయుచుందురో వారికి కర్మకాండయందలి క్రియలు విహితములు కావు అని

## ఇప్పటివారల కర్మనిష్ఠ అభాసమాత్రము

18. వైదికధర్మపరాయణులని యెంచబడు హిందువులు కర్మకాండాతీతమగు, లోకపాలకసంఘకార్యము నిర్వహించుటయను భగవత్కైంకర్యమార్గమును బహుకాలముగ మఱచిపోయియున్నారు. మొత్తముననేమో హిందువులు ఎల్లపుడును ధర్మశ్రద్ధగలవారుగనే వర్తించుచు వచ్చియున్నారు. అయినను వారి శ్రద్ధ

యంతయు క్రియాకలాపమున పర్యవసానము జెందియున్నది. వారి ధర్మానుష్ఠానమంతయు క్రియాపరంపరగ నున్నది. ఈ క్రియలను గూడ ప్రాయశః శ్రద్ధాభక్తులు లేక చేయుదురు. కాబట్టి ఆక్రియలకు స్వరూపసిద్ధి లేదు. వానివల్ల గాదగిన ఫలమును సిద్ధించుట లేదు. అయితే అన్ని ఆశ్రమస్థులకును—సంన్యాసులకుగూడ—అట్టి క్రియలను అనుష్ఠించుట ఆవశ్యకమని యెంచియున్నారు. ధర్మపరాయణులలో పరమహంసాది ఉత్తమ సంన్యాసులకే కర్మము నుండి పూర్ణమైన విడుదల ధర్మశాస్త్రమున అనుమతమై యున్నది. ఇట్టి పరమహంససంన్యాసి కూడ ఒక ఉద్దేశవిశేషము నపేక్షించి తనమట్టుకు స్వప్రయోజనార్థమయి ప్రాయశః వర్తించును. అయినను ఇట్టి కర్మత్యాగము జేయువారు చాల అపూర్వము. ఈ కాలమున అట్లు కర్మత్యాగము జేసినవారిని కర్మభ్రష్టులని జనులు చెప్పుదురు. అదియును సరియే. ఏలయనగా—అట్టి పరమహంసులపైకి బహుమందిలో కర్మత్యాగము జేసినదానికి ఫలరూపమగు వర్తనము అగపడదు. బ్రహ్మవిచారపరుడై బ్రహ్మనిష్ఠలో నుండుటయే కర్మ వదిలినవాడు వర్తించదగు క్రమము.

## కర్మానుష్ఠానమెట్లు ఆత్మనిష్ఠకు సాధకము

19. కనుక బట్టి ద్రవ్యయజ్ఞాత్మకకర్మలవలన నేమియు ప్రయోజనము లేదని యెంచదగదు. మనుష్యుడు నడపదగు ధర్మమార్గమున అట్టి కర్మలకు ఆవశ్యకతయు ప్రయోజనమును గలవు. బాగుగ పరీక్షించి చూచిన ద్రవ్యమంత్రాత్మక యజ్ఞములందలి భిన్నభిన్నాంశములకు భిన్నభిన్నప్రయోజనములును, ఆ ప్రయోజనములందు తారతమ్యము

లును గలవని కనబడును. కొన్నియంశములు ముద్రారూపములుగ నుండును. దేహేంద్రియమనస్సులను ఒకానొక విధమగు స్థితిని నిల్పినపుడు దేహేంద్రియాది సంఘాతద్వారముగ భగవదనుగ్రహమునబడు దివ్యచైతన్యశక్తి ప్రవహించును. ఇక గొన్ని వ్యాపారములు దేహేంద్రియమనస్సులను శుద్ధపరచి వానిని ధాతుసామ్యమును ఆరోగ్యస్థితికి దెచ్చును. మఱికొన్నియంశములు తంత్రరూపమగు క్రియలు. మంత్రరూపమగు శబ్దముల నుచ్చరించి ద్రవ్యవిశేషములను ఒకక్రమమున వినియోగించుటవలన కొన్నిదేవతలకు అవకాశముగలిగి కర్మానుష్ఠానము జేయువానికిని వానిచుట్టుముట్టులనుండు ఇతరప్రాణులకును ఆ దేవతల అనుగ్రహమువల్ల అభ్యుదయవిశేషము గలుగును. ఇట్టికర్మల కర్తవ్యతావిషయమై హిందూజనుల మతాచార్యులలో భిన్నభిన్నాభిప్రాయములు గలవు. కొందరు యావజ్జీవము కర్మల నాచరించవలయు నందురు. మఱికొందరు ముముక్షువులకు అవి అనావశ్యకములందురు. వేదాంతమతమువారు మాత్రము ఈ రెండు తెరంగులగు పాషండపక్షమును వదిలి, ధర్మపరాయణుడు ఆత్మనిష్ఠకు ఉపయుక్తమగునంత కర్మానుష్ఠానము జేయదగునని చెప్పుదురు. శ్రీశంకరాచార్యులు చెప్పినదేమన—ఎవడు శ్రుతిస్మృతివిహితనిత్యకర్మలను వానిప్రత్యక్షఫలముల నపేక్షించక ముక్తిసాధనమగు బ్రహ్మవిద్యను పొందవలెనను ఉద్దేశమునుమాత్రము పెట్టుకొని యాచరించునో, అతని దేహేంద్రియసంఘాతమున ఆ కర్మానుష్ఠానముచే సంస్కారవిశేషము గలిగి ధాతుప్రసాదమువల్ల సూక్ష్మవిషయగ్రహణశక్తియు చిత్తశుద్ధియు సిద్ధించును. క్రమేణ ఆత్మస్వరూపము అంతఃకరణమున స్పష్టముగ స్ఫురించుటవలన నిత్యానిత్యవస్తు

వివేకము ఉత్పన్నమగును. ఇక ముందుపోవుటకు కర్మానుష్ఠానము ఆవశ్యకము కాదు, అని.

## సర్వకర్మ సంన్యాసము

20. అపుడతడు సర్వకర్మమును విధిపురస్సరముగ త్యజించి పరమహంససంన్యాసి యగును. అట్టివాని మార్గము కర్మరహిత మైనను ధర్మయుక్తమగు ఆశ్రమమని జనులు తెలియుటకై కర్మ త్యాగమును కూడ విధిపురస్సరముగనే చేయును. అయినను ఊరకుండుట వానికర్తవ్యము గాదు. యోగాభ్యాసము, ఆత్మవిచారము, అను ని కార్యములకు మఱియు హెచ్చు అవకాశము చిక్కవలెనని యే ద్రవ్యయజ్ఞరూపమగు కర్మకలాపము ఇతనికి తప్పించుట. ఆతడు అగ్నిలేనివాడని చెప్పదగదు. బాహ్యాగ్నుల వదిలినను ఆత్మయందు ఆ యగ్నిని ఉత్పాదనచేసి వృద్ధిచేయుచునే యుండును. అటులనే మనుస్మృతిని చెప్పబడియున్నది.—

ఆత్మన్యగ్నీన్ సమారోప్య బ్రాహ్మణః ప్రవ్రజేద్గృహాత్ ॥ (6—38)

"బ్రహ్మనిష్ఠుడగువాడు అగ్నులను ఆత్మసమారోపణచేసి గృహమును వదిలి సంన్యాసి యగుగాక." ధ్యానధారణలచే, అనగా భక్తిప్రేమపురస్సరముగ సదా భగవంతుని ధ్యానించుటచే, తన లోని చిదగ్ని ఆవిర్భవించును. ఆ చిదగ్ని జ్వలించుచుండగ దేహేంద్రియమనస్సులను సంపూర్ణముగ పరిపక్వము చేసుకొనదగును. సత్యము, బ్రహ్మచర్యము, అహింస, కారుణ్యము, సర్వప్రాణివర్గమున ప్రీతి, వీనిని పరమావధివఱకు అభ్యసించి సాధింపవలెను. అధ్యాత్మ శాస్త్రార్థమును శ్రవణ-మనన-నిదిధ్యాసములచే నిర్ణయించి జీవ

బ్రహ్మైక్యమును రూఢిపఱచుకొనవలయును. ఇట్టి బ్రహ్మాభ్యాసమున యోగముయొక్క ఉత్తమభూమికలన్నియు అంతర్భూతములు. పరబ్రహ్మధ్యానరూపమగు యోగముచే తత్త్వార్థసాక్షాత్కారము సిద్ధించును. ఇవ్విధముగ పరమహంససన్న్యాసియగునతడు బ్రహ్మవిద్యాసక్తుడై బ్రహ్మజ్ఞానసిద్ధిని లక్ష్యముగ నుంచికొని దానికి దగిన సాధనములనే అతిప్రయత్నముతో ననుష్ఠించును. వర్ణాశ్రమధర్మములను క్రియాకలాపములు అతనికి అన్వయించవు. ఏలయనగ అతడుద్దేశించియుండు ఆత్మవిద్యాపరిపాకమునకు ఆ క్రియాకలాపములు సాధకములు కావు.

## ముక్తిమార్గము

21. ఆత్మతత్త్వమును తెలిసినతరువాత ఆత్మయొక్క బ్రహ్మత్వమును స్వానుభవముచే రూఢిపఱచుకొనుటకు కైంకర్యమార్గమును అవలంబించవలయును. లోకపాలకసంఘముతో జేరి స్వార్థత్యాగపురస్సరముగ సర్వభూతహితకరమగు ఈశ్వరసేవ జేయవలయును. ఈ సేవామార్గము రూఢిపడగ భూసంబంధమగు బంధములెల్ల తొలగిపోవును. మానవకోటిలో జీవేశ్వరైక్యసాక్షాత్కారము సిద్ధించినపైన ఊర్ధ్వలోకములకును ఇతరబ్రహ్మాండములకును పోవచ్చును. అక్కడను జీవేశ్వరైక్యమును సాక్షాత్కరించినతరువాత ఇకనుపైకి పోగలడు. ఇట్లు పైపైకిబోవుచు కడాన సర్వప్రపంచపరమేశ్వరునందు ఐక్యమును పొంది తదాత్ముడుగనే యుండును. ఇదే పరమమోక్షపదము. దీనికి వేఱొక దారి లేదు.

"నాన్యః పంథా విద్యతే యనాయ"

---

Printed by J. R. Aria at the Vasanta Press, Adyar, Madras.